ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

మంగళవారము, నవంబరు 20, 2007

12 వ శా. స. XII స. వాల్యూం -- X నంబరు --4

శక సంవత్సరము - 1929, కార్తీకం - 29

## MONDAY, THE 20th NOVEMBER, 2007

**12 L.A. XII S. VOL-- X No. - 4**

**29 - Kartik, 1929 - S.E.**

#

శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| ఉప సభాపతి | : | డా. (శ్రీమతి) జి. కుతూహలమ్మ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ గురునాధ రెడ్డి |
| | | శ్రీ బి. వేదవ్యాస్ |
| | | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| | | శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి |
| | | శ్రీ డి.నరేంద్రకుమార్ |
| | | శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| అదనపు కార్యదర్శులు | : | శ్రీ కె. గోపాలకృష్ణయ్య |
| | | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎన్. అంజయ్య |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ డి.శివరావు |
| | | శ్రీ ఎం. పాండురంగాచార్య |
| | | శ్రీ ఎం.వి.వి.సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ.నర్సింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి. సత్యనారాయణ |
| | | శ్రీ కె. సుభాష్ చంద్రబోసు |
| | | శ్రీ కె. తులసీరాం |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రామిరెడ్డి |
| | | శ్రీ టి.రామచందర్ |
| | | శ్రీమతి వి. గిరిజా సుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ ఎన్.కె. బెంజమిన్ |
| | | శ్రీ కె. జగన్నాధరావు |
| | | మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ.సాయిలక్ష్మి |
| | | శ్రీ ఎం. నాగూరామ్ |
| | | శ్రీమతి పి. సుబ్బమ్మ |
| | | శ్రీమతి ఎస్.ఎ.జ్యోతి |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి టి. సుశీల |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

( పన్నెండవ శాసనసభ)

(పన్నెండవ సమావేశము ః పదవ రోజు)

మంగళ వారము, నవంబరు **20, 2007**

సభ ఉ. గం. **8.30** లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )

----------

# విషయ సూచిక

1. సభా కార్యక్రమము(వాయిదా తీర్మానములను గురించి )

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు(అనుబంధము–1)

3. ప్రకటన

   నక్షత్రపు గుర్తుగల, నక్షత్రపు గుర్తులేని మరియు స్వల్ప వ్యవధి ప్రశ్నలను టేబుల్‌పై ప్లేస్ చేయుట గురించి

4. సభా కార్యక్రమము (కొనసాగింపు)

5. సభా సమక్షములో ఉంచబడిన పత్రములు

6. సభా సంఘం నివేదిక సమర్పణ

7. లఘుచర్చ

   వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర గురించి చర్చ మరియు జవాబు (కొనసాగింపు)

8. ప్రభుత్వ తీర్మానము

   వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర పెంపుదల గురించి

9. ప్రకటన

   ఆంధ్రప్రదేశ్ శాసన సభలో ఆమోదింపబడిన బిల్స్‌ను ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ రికమండేషన్స్ కొరకు పంపుట గురించి

10. ప్రభుత్వ తీర్మానము

    వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర పెంపుదల గురించి

11. పన్నెండవ సమావేశపు గణాంక వివరముల పట్టిక

--------

## సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానములను గురించి

MR.SPEAKER: I have received the Adjournment Motions today:

1. Adjournment Motion given notice of by Dr. G. Vijaya Rama Rao garu and others regarding loosing of employment of artisans due to corporatisation of Reliane Celunes, Reliance Fresh and Heritage Fresh etc. is disallowed.

2. Adjournment Motion given notice of by Sri Nomula Narsimhaiah garu and others regarding the need to enhance the minimum support price for agricultural produce and to solve the demands of the farmers is disallowed.

3. Adjournment Motion given notice of by Sri Chada Venkat Reddy garu and others regarding the need to enhance the minimum support price for paddy and other agricultural produce and to solve the problems of the agitating farmers' unions and the political parties is disallowed.

4. Adjournment Motion given notice of by Sri Komireddi Ramulu garu regarding the need to repatriate the persons who have come from gulf countries on illegal visas and to protect the rural youth is disallowed.

Today being the last day, I would like to inform to the House that immediately after the Question Hour, the Government would give its reply to the Minimum Support Price (MSP) followed by reply to the Minorities' welfare.

శ్రీ కె.రోశయ్యః అధ్యక్షా, మామూలుగా నిన్న, ఇవాళ పరిస్థితులు చూసిన తరువాత మిత్రులు ప్రధాన ప్రతిపక్ష నాయకులు, సభ్యులు కూడా రాత్రి ఆ సమస్యపైన పట్టువీడకుండా ఇక్కడే పండుకోవడం జరిగింది. ప్రభుత్వం కూడా ఈ విషయంలో ఆలోచన చేసింది.

( తెరాస సభ్యులు శ్రీ ఎ. గోవిందనాయక్ వారు ఇది హాస్టల్ అనుకున్నారేమో అని వ్యాఖ్యానించారు)

పెద్దలు శ్రీ గోవిందనాయక్‌గారు ఇది హాస్టల్ అని అనుకున్నారని అంటున్నారు. నాకు సరిగా వినపడలేదు. దాని విషయంలో నేను మాట్లాడను. అర్థం చేసుకోండి. దానిమీద చర్చిద్దామంటే చర్చకు ఇష్టంలేక........

(ఈ దశలో వరికి మద్దతు ధర ఇవ్వాలి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఖరి నశించాలి అంటూ సీపీఐ, సీపీయం, భారతీయ జనతా పార్టీల సభ్యులు నినాదాలు చేస్తూ సభలోకి ప్రవేశించారు)

MR. SPEAKER: The entry of the Hon'ble Members is audible.

(Interruptions)

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు (అనుబంధము – I)

Before we start reply just one minute. All the Questions, all the Short Notice Questions, Postponed Questions are deemed to have been answered.

## ప్రకటన
## (స్టార్డ్,అన్‌స్టార్డ్ , యస్‌యన్‌క్యూలను టేబుల్‌పై ప్లేస్ చేయుట గురించి)

MR.SPEAKER: I am to announce to the House that as per the proviso to Rule 41 and also sub rule (7) of Rule 51 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, answers to 68 Starred Questions, 41 Un-starred Questions and 14 Short Notice Questions, which were not included in the lists till 20-11-2007 are placed on the Table of the House. They shall form part of the proceedings of the House.

I am also to announce to the House that in respect of the Starred, Un-starred and Short Notice Questions and Notice under Rule 74 and 344, which were admitted and communicated to the Departments for which answers have not been received, the Ministers concerned are directed to furnish replies directly to the Members.

## సభా కార్యక్రమం (కొనసాగింపు)

శ్రీ కె.రోశయ్యః అధ్యక్షా, ఇప్పుడే, సీపీఐ, సీపీయం, భారతీయ జనతా పార్టీలకు చెందిన సభ్యులు సభలోకి వచ్చారు. భాజపాకు మరోసభ్యులు రాలేదు. మరో సభ్యుడు..............

(దమ్ముంటే వరికి మద్దతు ధర వెయ్యి రూపాయలు ఇవ్వాలి, చేతగాకపోతే దిగిపోండని భాజపా సభ్యులు శ్రీ జి.కిషన్‌రెడ్డి అన్నారు)

(శ్రీ జి.కిషన్‌రెడ్డినుంచి అంతరాయం)

డబ్బులు పెట్టకుండా వచ్చావు నీవు. నర్సింహ్మయ్యగారి తాలూకు పదిమంది సభ్యులు వస్తే వారికంటె మిత్రుడు కిషన్‌రెడ్డిగారి కేక ఎక్కువగా వినపడింది కాబట్టి నేను అలా అన్నాను. అధ్యక్షా, అసలు విషయానికి వస్తున్నాను. ఈ సమస్య ప్రాధాన్యత దృష్ట్యా మేం తమరికి అప్పీల్ చేస్తున్నాను. ప్రశ్నోత్తరాల సమయం అక్కరలేదు, చర్చను వెంటనే మొదలుపెడదామని పదే పదే చెబుతున్నాను. ముఖ్యమంత్రిగారు 9.15 నిముషముల వరకు సభలో ఉండగలుగుతారు. వారందరూ మాట్లాడుతూ ప్రభుత్వం పారిపోయిందని, ముఖ్యమంత్రి పారిపోయారని అంటున్నారు. పారిపోయే దుర్గతి ఎవరికీ లేదు. దయచేసి సహకరిస్తే మీరు చేసిన ప్రయత్నం వల్ల యాభై రూపాయలు వచ్చిందనే మాట విన్నాను. సంతోషం. ఈ ప్రయత్నం మరింతగా చేస్తే కొంత ఎక్కువ రావచ్చు. కనుక మీరు చేసే ప్రయత్నం, మేం చేసే ప్రయత్నం అందరం కలిసి చేద్దాం. దయచేసి ఈ సమస్య ప్రాధాన్యత దృష్ట్యా ఉన్న సమయాన్ని సక్రమంగా వినియోగించుకుందాం. మిత్రులు రఘువీరారెడ్డిగారిని మద్దతు ధరపై వివరణ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. మీరు అనుమతిస్తే తరువాత ముఖ్యమంత్రిగారు రెండు నిమిషాలు మాట్లాడిన తరువాత ఈ అంశంపై చర్చను ముగిద్దాం.

MR.SPEAKER: I have already told you. వాయిదా తీర్మానాల గురించి తరువాత చూద్దాం.

డా.జి.విజయరామారావు (ఘనాపూర్): అధ్యక్షా, కార్పోరేటీకరణ, రిలయెన్స్ సెలూన్లు తెరిచినచో చేతివృత్తులవారు కనిపించకుండా కనుమరుగు అవుతారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం కనికరించాల్సిన అవసరముంది.

## సభా సమక్షంలో ఉంచిన పత్రములు

1. A copy of the Report of the Comptroller and Auditor General of India (Civil) for the year ended 31st March, 2007, as required under Clause (2) of Article 151 of the Constitution of India.

2. A copy in each of the Finance and Appropriation Accounts of Government of Andhra Pradesh for the year 2006-07, as required under Clause (2) of Article 151 of the Constitution of India.

3. A copy of the Annual Statement of Accounts of Transmission Corporation of Andhra Pradesh Limited for the year 2006-07, in compliance with Section 619-A (3) (b) of the Companies Act, 1956.

4. A copy of the Annual Report of the Andhra Pradesh Power Finance Corporation Limited for the year 2001-02, in compliance with Sections 617, 619, 619-A and 619-B of the Companies Act, 1956 along with reasons for delay.

## సభా సంఘం నివేదిక సమర్పణ

SRI GURUNATH REDDY: Hon'ble Chairman, House Committee: Mr. Speaker, Sir, I beg to present:

"The Report of the House Committee to enquire into Sale of Park Land at Autonagar, L.B.Nagar, Hyderabad".

MR.SPEAKER: The question is:

"That the Report of the House Committee to enquire into Sale of Park Land at Autonagar, L.B.Nagar, Hyderabad was presented"

(Pause)

Motion was adopted and the Report was presented. రెండు రిప్లైస్ ఉన్నాయి. ఒకటి వరికి గిట్టుబాటు ధర, రెండవది మైనారిటీ మైనారిటీ వెల్ఫేర్. గిట్టుబాటు ధరపై మినిస్టర్‌గారి సమాధానం ఉంటుంది. ఆ తరువాత మైనారిటీ సంక్షేమంపై సమాధానం ఉంటుంది.

## లఘుచర్చ
## వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర గురించి చర్చ మరియు జవాబు
## (కొనసాగింపు)

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: అధ్యక్షా, కనీస మద్ధతు ధర మీద గత పది రోజులుగా అంటే దీనిమీద వాస్తవంగా మూడు రోజులపాటు మాత్రమే చర్చ జరిగింది. తరువాత ప్రభుత్వం నుంచి సమాధానమివ్వాలని మేం ఎంత ప్రయత్నం చేసినా వీలు కాలేదు. దురదృష్టం. సభను స్తంభింపజేసి సమాధానం కూడా రానివ్వని పరిస్థితి కల్పించారు. నిజంగా ఈ విషయంలో నేను నా నిరసనను తెలియజేస్తున్నాను కావున రికార్డు చేయవలసిన అవసరముంది.

(అంతరాయం)

రైతుగా నాకు చాలా బాధ కలుగుతుంది. ఏది ఏమైనా ఈ విషయంపై 14 మంది మాట్లాడారు. మాట్లాడిన సభ్యులందరికీ ధన్యవాదాలు. స్వామినాథన్‌గారి రిపోర్టు ప్రకారం మద్ధతు ధర పెంచాలని ప్రతి ఒక్కరూ ఒకే మాట మాట్లాడారు. ఆ గౌరవసభ్యులందరికీ నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రాష్ట్ర ముఖ్యమంత్రి మొదటగా ఓ రైతు. ఆ తరువాత రాష్ట్ర ముఖ్యమంత్రి. ఆ భావన రాష్ట్రంలోని కోటీ ఇరవై లక్షల రైతు కుటుంబాలకు ఈరోజు నమ్మకం కలిగింది.

ఉ.8.40

రైతులకు ఆత్మస్థైర్యాన్ని గత మూడు సంవత్సరాలుగా పెంచగలిగాం అనే మాటను గట్టిగా చెప్పగలుగుతున్నాను. దానికి కారణం ప్రభుత్వం చేపట్టిన బహుముఖ వ్యూహం. వ్యవసాయం లాభసాటిగా ఉండాలి, వ్యవసాయ ఖర్చులు తగ్గించాలి. మేలైన ఇన్‌పుట్స్ ఇవ్వాలి.

(టిడిపి సభ్యులచే సభకు అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : మినిస్టర్ గారు ఒక్క నిముషం. Let the Minister will give reply ఆ తరువాత you will be given clarifications ఇప్పుడు సభకు అంతరాయం కలిగిస్తే సమయం పోతుంది ఆ తరువాత జవాబు రాలేదు అంటారు. Let him reply first, ఆ తరువాత క్లారిఫికేషన్స్ ఉంటాయి. ఈ కాన్సెప్ట్ కు అంతరాయం కలిగితే House cannot continue.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి : రైతులకు బ్యాంకుల ద్వారా అప్పులు ఇవ్వాలి. ఉత్పాదకత పెంచాలి. విస్తరణ కార్యక్రమాలు బాగా జరగాలి. శాస్త్రీయ పరిశోధన ఫలితాలు రైతులకు అందాలి, మార్కెటింగ్ సౌలభ్యం రైతు పొలాల వరకు తీసుకు వెళ్లాలి దీనితో పాటు కనీస మద్దతు ధర కూడా పెరగాలి. కనీస మద్దతు ధర కే నేను కూడా పరిమితం కావాలనుకొన్నాను కానీ గౌరవ సభ్యులు, ప్రత్యేకించి ప్రతిపక్ష నాయకులు చాలా విషయాలు మాట్లాడారు. నేను 5 నిముషాలు వాటి గురించి చెప్పి కనీస మద్దతు ధర గురించి చెబుతాను. మేము చేసిన ప్రయాత్నాల్లో ఖర్చులు తగ్గించడం ఒకటి. ఉచిత కరెంటు 25 లక్షల రైతులకు రు.1259
కోట్ల విద్యుత్తు బకాయిలు రద్దు చేసాం.

(టిడిపి సభ్యులచే అంతరాయం)

నేను ముందే చెప్పాను. MSP కే మీరు పరిమితమయి ఉంటే, కనీసం మిత్రులు ''నరేంద్ర కుమార్ గారైనా, MSP కే పరిమితం అయి ఉంటే నేను కూడా దానికే పరిమితమై ఉండే వాడిని''. మీరు గుడ్డ కాల్చి మా మొఖం మీద పడవేసి పోతే, సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. 95 శాతం రైతులకు 7 గంటల ఉచిత విద్యుత్తు కోసం 2003-04 లో విద్యుత్తు సబ్సిడీ కేవలం రు.1595 కోట్లు అయితే ఈ సంవత్సరం రు.4207 కోట్ల విద్యుత్తు సబ్సిడీని ఈ ప్రభుత్వం ఇస్తున్నది. సాగునీటి ప్రాజెక్టులకు గత 6 సంవత్సరాల్లో టిడిపి ప్రభుత్వ హయాములో రు.10392 కోట్లు ఖర్చుపెడితే, ఈ మూడున్నర సంవత్సరాల్లో 32 వేల కోట్ల రూపాయలు మేము ఖర్చు పెట్టడం జరిగింది. 2003-04 లో ఆనాడు రైతులకు బ్యాంకుల ద్వారా రు.9019 కోట్లు మాత్రమే రుణాలు ఇప్పిస్తే ఈ సంవత్సరం రు.22650 కోట్లు బ్యాంకుల ద్వారా రైతులకు రుణాలు ఇప్పిస్తున్నాము. ఆనాడు 14 శాతం వడ్డీ ఉంటే ఈనాడు 7 శాతం వడ్డీకి కమర్షియల్ బ్యాంకుల్లోను, ఆనాడు 11 శాతం సహకార బ్యాంకుల్లో వడ్డీ ఉంటే దాన్ని ఈరోజు 5 శాతం వడ్డీకే రాజశేఖర్ రెడ్డి గారి నాయకత్వము లోని ప్రభుత్వం అప్పులిస్తున్నది అని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియ చేస్తున్నాను. అయితే కేవలం ఈ వడ్డీ తగ్గింపే కాకుండా డ్వాక్రా మహిళలకు ఈ ఒక్క సంవత్సరానికే రు.750 కోట్లు పావలా వడ్డీతో ఇస్తున్న రుణంలో 60, 70 శాతం మళ్లీ రైతులకే వెళుతున్నది, వ్యవసాయానికి వెళుతున్నది. అదే విధంగా రైతులకు ఇచ్చేటువంటి వడ్డీని కూడా పావలా వడ్డీకే ఇవ్వాలనే ఆలోచన ఈ ప్రభుత్వానికి, గౌరవ ముఖ్యమంత్రి గారికి ఉంది. సరియైన సందర్భంలో అటువంటి నిర్ణయం కూడా తీసుకోవడం జరుగుతుంది. బడ్జెటులో కూడా భారీ కేటాయింపులు చేసాం.

(టిడిపి సభ్యులచే సభకు అంతరాయం)

అధ్యక్షా, వీళ్లకు నా సమాధానం వినే ధైర్యం లేదు. ముఖ్యమంత్రి గారు పని మీద వెళ్లబోతున్నారు నా తరువాత ఆయన మాట్లాడాలి కాబట్టి నేను నా ప్రసంగాన్ని కుదిస్తున్నాను. మొత్తం వ్యవసాయం గురించి మట్లాడితే దిక్కుకు ఒకరు ఈ తెలుగు దేశం పార్టీవారు పరుగెత్తుతారు. ఇక్కడ ఒక్కరు కూడా ఉండే పరిస్థితి లేదు. ఎందుకు ఆ విధంగా ఉలిక్కి పడతారు, కూర్చోండి, వినండి.

MR.SPEAKER : Minister garu, you leave it, on the subject please.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ సీట్లను వదలి ముందుకు వచ్చారు)

Please go back to your seats. నేను చెబుతాను మీరు పోయి కూర్చోండి.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, నేను గౌరవ సభ్యులందరికీ మనవి చేస్తున్నాను. మనం సమాధానం కావాలనుకొన్నాం. ఈ సమస్యపైన ముఖ్యమంత్రి గారి నుంచి సమాధానం వినాలనుకొన్నాం. కానీ సమాధానం వినడానికి తగిన వాతావరణం కల్పించ కుండా ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పాలంటే ఎలా? నేను కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. నిన్న సభ్యులు ఎవరు ఏమి మాట్లాడినా దాని జోలికి పోకుండా సబ్జెక్టు మీద వీలయినంత బ్రీఫ్‌గా మాట్లాడండి అని మీ అందరి తరుపున, నా తరుపున నేను అప్పీల్ చేస్తున్నాను. ఆ విధంగా మంత్రిగారు బ్రీఫ్‌గా మాట్లాడతారు. కనుక ముఖ్యమంత్రి గారు మాట్లాడటానికి తగిన వాతావరణం కల్పించమని గౌరవ సభ్యుల్ని కోరుతున్నాను.

MR.SPEAKER : Minister for Agriculture.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : అధ్యక్షా, నేను మీ ద్వారా అప్పీల్ చేసేదేమిటంటే వారు మాట్లాడినపుడు మేము ఒక్క మాట కూడా మాట్లాడలేదు, అడ్డు తగల్లేదు. దయ చేసి నేను చెప్పే మాటలు కూడా వినమని కోరుతున్నాను.

MR.SPEAKER : Leave it and on the M.S.P. please.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి : అధ్యక్షా, ఒక్క విషయం, బడ్జెటు కేటాయింపులో రైతుకు సంబంధించి అగ్రికల్చరు మరియు అలైడ్ యాక్టివిటీస్‌కు కోసం 2003-04 సంవత్సరంలో ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వం అందులో ఎన్నికల సంవత్సరం, ఎన్నికల సంవత్సరం అంటే ఎవరైనా ఒళ్ళు దగ్గర పెట్టుకొని రైతుల కోసం పని చేస్తారు, అలాంటి సంవత్సరంలో వ్యవసాయానికి, హార్టీకల్చరుకి, Animal Husbandaryకి, ఇరిగేషన్‌కి సంబంధించి బడ్జెటులో కేటాయించింది కేవలం రు.4230 కోట్లు. ఈ సంవత్సరం 2007-08 సంవత్సరానికి ఇప్పటి కాంగ్రెసు పార్టీ, ఈ రైతు ప్రభుత్వం కేటాయించింది రు.22647 కోట్లు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే సభకు అంతరాయం)

నేను మంత్రిగా మాట్లాడుతున్నాను, ఇవి గాలి కబుర్లు కావు, కాకి లెక్కలు కావు. I am going on record. పెద్దలు రోశయ్య గారు చెప్పినట్లుగా నేను మూడు నిముషాలు చెప్పి, MSP గురించి చెబుతాను.
ఉ. 8.50

అధ్యక్షా, బి.టి ప్రత్తి విత్తనాలు వాళ్ల హయాములో బి.టి ప్రత్తి విత్తనాలు రు.1850 నుండి రు.1950 అమ్ముతూ వుంటే. అసలు వాళ్లు ఆలోచనే చేయలేదు. ఈ దేశంలో ఎవరూ ప్రయత్నం చేయలేదు. మన ముఖ్యమంత్రి డా.వై.యస్.రాజశేఖర్ రెడ్డి గారు యం.ఆర్.పి.పికి వెళ్లి, సుప్రీంకోర్టుకు వెళ్లి, ఎన్ని ప్రెజర్స్ వచ్చినా కూడా రైతు ప్రయోజనమే ముఖ్యమని. ఫైట్ చేయడం ద్వారా రు.1850 వున్న బి.టి ప్రత్తి విత్తనాల ధర ఈ రోజు రు.750 లకే రైతులకు అందుబాటులోకి తెచ్చిన ప్రభుత్వం ఈ ప్రభుత్వం. దీని ద్వారా మొదటి సంవత్సరంలో రు.180 కోట్లు ఈ ఒక్క రాష్ట్రంలోనే రైతులకు మిగిలింది. దేశం అంతటిలో రు.2,000 కోట్లు మిగిలింది. ఈ సంవత్సరం ఈ రాష్ట్రంలో రు.200 కోట్లు నేరుగా విత్తనాల ద్వారా మిగిలింది. అదేవిధంగా రు.2,700 కోట్లు భారత దేశంలో ప్రత్తి పండించే రైతాంగానికి డా.వై.యస్.రాజశేఖర్ రెడ్డి గారు చేసిన ఈ ప్రయత్నం ద్వారా మిగిలింది. కాదనగలుగుతామా? విస్తరణ గురించి తెలుగు దేశం అధికారంలో ఉన్న 10

సంవత్సరాలలో ఒక్క వ్యవసాయ అధికారిని కూడా నియమించకుండాపోతే. రాజశేఖర్ రెడ్డి గారు వచ్చిన తరువాత 1300 పోష్టులను అగ్రికల్చర్ ఆఫీసర్స్ గాని, ఏ.ఇ.ఓలు గాని, లేకపోతే సైటిష్టులు గాని భర్తీచేయడమే కాదు. మొన్ననే నాలుగు రోజుల క్రితం గౌరవ ముఖ్యమంత్రిగారు మరో ఫైల్ క్రియేట్ చేశారు. మళ్లి విస్తరణ అధికారులు మరో 1071 మంది వ్యవసాయ అధికారులను నియమిస్తూ, ఉత్తర్వులను కూడా జారీ చేశారు. కేవలం నాలుగు రోజుల క్రితం, ఇది చాలదని స్వామినాధన్ కమీషన్ రిపోర్టు ప్రకారం ప్రతి గ్రామంలో ఒక ఆదర్శ రైతు నియామకం చేయాలంటే. ఈ రోజు ప్రతి 250 రైతు కుటుంబాలకు ఒక ఆదర్శ రైతును అట్లా 25 వేల మంది ఆదర్శ రైతులను ఈ రాష్ట్రంలో నియామకం చేయడం జరిగింది. మళ్లి మార్చినాటికి, మరో 25 వేల మంది ఆదర్శ రైతులను నియామకం చేసి. మొత్తం 50 వేల మందిని, ఈ వ్యవసాయ విస్తరణ కు ఉపయోగపడేలా చేయడం జరుగుతుంది. ఈ రోజు వాళ్లు అంటున్నారు, అదర్శ రైతులు కాంగ్రెస్ వాళ్లే అంటున్నారు. 1 కోటి 82 లక్షల తెల్లకార్డులు ఇస్తే, వాళ్లను కాంగ్రెస్ వాళ్లు అన్నారు. 70 లక్షల ఇళ్లు ఇస్తే, కాంగ్రెస్ వాళ్లు అన్నారు. 60 లక్షల పెన్షన్‌లు ఇస్తే వాళ్లు కాంగ్రెస్ వాళ్లు అంటున్నారు. 1 కోటి మందికి పావలా వడ్డీకి రూణాలు ఇస్తే, కాంగ్రేస్ వాళ్లు అన్నారు. మాకేమి అభ్యంతరం లేదు, వాళ్లందరు కాంగ్రెస్ వాళ్లు అయితే స్వీకరించడానికి మాకేమి అభ్యంతరం లేదు. తప్పేమి వుంది, కానివ్వండి, మీ ఏజంట్లు కూడా, మీ దగ్గర కూర్చున్న వాళ్లు కూడా కాంగ్రెస్ వాళ్లె అంటే మాకు ఏమి అభ్యంతరం లేదు. రైతు చైతన్య యాత్రలు, రైతు సదస్సులను గురించి మీకు ఎప్పుడైనా ఆలోచన వచ్చిందా ? ప్రతి సంవత్సరం నేరుగా 30 లక్షల రైతులను నేరుగా అధికారులు వెళ్లి కలిసే ప్రయత్నం చేస్తున్నాం. శాస్త్రవేత్తలను పొలాలకు పంపిస్తున్నాం. తప్పకుండా, వాళ్లను రైతులకు ఉపయోగపడే విధంగా చేస్తున్నాం. గ్రామం యూనిట్‌గా మీరు ఇన్సూరెన్స్ తీసుకోవడం లేదు. పోయిన మూడు సంవత్సరాల నుంచి అయిదు జిల్లాలలో గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని చేస్తున్నాం. ఈ సంవత్సరం నుంచి పది జిల్లాలలో గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని ఇన్సూరెన్స్ చేస్తున్నాం. ఈ భారత దేశంలో కేవలం ఆంధ్ర రాష్ట్రం, ఒక్క రాజశేఖర్ రెడ్డి గారి ప్రభుత్వం మాత్రమే అనే విషయం మీరు గమనించాలని కోరుతున్నాను. ఈ రోజు గ్రామాన్ని యూనిట్ గా తీసుకున్నాం కాబట్టి. వాళ్ల ప్రభుత్వం 9 సంవత్సరాల హయాంలో 7 సంవత్సరాలు రాష్ట్రమంతటా కరువు వస్తే. చివరికి క్రిష్ణా డెల్టాలో కూడా నీరు ఎండిపోయి బీడు భూమిగా తయారైతే. ఆ రోజు వాళ్లు మండల యూనిట్‌గా వుండడం వలన. ఇన్సూరెన్సు డబ్బు వచ్చింది కేవలం రు.898 కోట్ల. ఈ నాలుగు సీజన్లు సక్సెస్‌ఫుల్‌గా ఆ వరుణ దేవుడు కరుణించడం వలన వర్షాలు వచ్చినాయి. కేవలం రెండు మూడు జిల్లాలలో మినహా ఇస్తే, వాళ్ల 9 సంవత్సరాల పాలనలో రు.898 కోట్లు ఇన్సూరెన్సు డబ్బు రైతులకు ఇస్తే. కేవలం మేము గ్రామాన్ని యూనిట్‌గా తీసుకున్నాము కాబట్టి రు.1,129 కోట్ల ఇన్సూరెన్స్ డబ్బులు రైతాంగానికి వెళ్లిందని మనవి చేస్తున్నాను.

శ్రీ పి.కేశవ్: మీ కాలంలో పంట పండలేదని అర్థమవుతుందయ్యా.

శ్రీ యన్.రఘువీరారెడ్డి: అధ్యక్షా, ఈ రోజు వాళ్లకు ఒక బాధ వుంది. వాళ్ల 9 ఏళ్ల పాలనలో 7 ఏళ్లు కరువు వచ్చింది. కాని మా 4 సంవత్సరాలలో 4 సంవత్సరాలు వర్షం వచ్చింది. దానికి వాళ్లు బాధ పడితే మేము చేయగలిగింది ఏమీ లేదు. యాంత్రీకరణ క్రింద వాళ్లు 9 సంవత్సరాలలో చివరి సంవత్సరంలో కూడా కేవలం రు.7 కోట్లు ఖర్చు పెడితె మేము కేవలం ఒక్క సంవత్సం 117 కోట్లరూపాయలు ఖర్చు పెడుతున్నాం. మార్కెటింగ్ కూడా నేరుగా మహిళా సంఘాల ద్వారా గ్రామ స్థాయికి వెళ్లి ఐ.కె.పి ద్వారా 7 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నాం. అదే విధంగా మొక్క జొన్నలు కూడా కొనుగోలు చేస్తున్న విషయం మీ దృష్టి తీసుకువస్తున్నాను. కేంద్ర ప్రభుత్వం కూడా ఫుడ్ సెక్యూరిటీ మిషన్ క్రింద రు.5 వేల కోట్లు, వ్యవ

సాయ విస్తృతమైన ప్రయోజనాలకు మరో రు.25 వేల కోట్ల, వడ్డీ మాఫీ క్రింద ఈ ఒక్క రాష్ట్రానికి రు.2 వేల కోట్లలో రు.1 వెయ్యి కోట్లు భారత ప్రభుత్వం ఇచ్చింది, రాష్ట్ర ప్రభుత్వం రు.1 వెయ్యి కోట్లు ఇస్తున్నటువంటి పరిస్థితి వుంది. ఈ అన్నీ ప్రయత్నాలు చేశాము కాబట్టి. రైతులకు కాస్తో, కూస్తో మేము కొంచెం ఖర్చులు తగ్గించగలిగాం అనే విషయాన్ని మనవిచేస్తున్నాను. మా ప్రయత్నాల వల్ల, ఆ వరుణ దేవుడి కరుణ వల్ల, రైతుల కూడా బాగా కష్టపడడం వల్ల 2003-04 సంవత్సరంలో ఆహార ధాన్యాల ఉత్పత్తిలో ఈ రాష్ట్రం 6వ స్థానంలో వున్నది. మా ప్రభుత్వం వస్తూనే 2004-05 లో 4వ స్థానానికి తీసుకొని రాగలిగాం. 2005-06లో 3వ స్థానానికి తీసుకొనిరాగలిగాం. మేము కచ్చితంగా పూర్తి విశ్వాసంతో వున్నాం. ఈ రాష్ట్రంలోని ప్రతి రైతు రాబోయే రోజుల్లో భారత దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తిలో మొదటి స్థానానికి వచ్చి తీరుతాడనే విషయాన్ని మనవిచేస్తున్నాను. ఈ రోజు యం.యస్.పి అనేది కూడా ఒక ప్రధానమైన భాగం. యం.యస్.పినే కాదు, మేము చేస్తున్న అనేక ప్రయత్నాలలో యం.యస్.పి కూడా ఒక ప్రయత్నం. ఈ రోజు ఈ కనీస మద్ధతు ధర అనేటువంటిది, శాస్త్రీయత లోపించిందని ఇప్పుడు కాదు. కొన్ని దశాబ్ధాలుగా ప్రతి రాజకీయ పార్టీ మాట్లాడుతున్న మాట. దానికి ప్రయత్నమైతే జరగలేదు యు.పి.ఎ ప్రభుత్వం మన రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ప్రయత్నం చేసిన తరువాత. యు.పి.ఎ ప్రభుత్వం కూడా స్వామినాధన్ గారిని జాతీయ వ్యవసాయ కమీషన్ అనేటువంటి, రైతు కమీషన్‌ను ఏర్పాటు చేసి. వ్యవసాయం లాభసాటిగా ఉండడానికి మీరు సూచనలివ్వండి అంటే వాళ్లు 5 నివేదికలు ఇచ్చారు. ఫిఫ్త్ అండ్ ఫైనల్ రిపోర్టులో 85 రికమండేషన్స్ ఇచ్చినారు. ఇప్పటికే స్వామినాధన్ కమీషన్ రిపోర్టు వచ్చిన తరువాత కాదు, ఈ మూడు సంవత్సరాలలో మేము తీసుకున్న ప్రయత్నాలు 85 రికమండేషన్స్‌లో, 47 రికమండేషన్స్ ఇప్పటికే అమలు పరుస్తావుంది ఈ రాష్ట్ర ప్రభుత్వం. దయచేసి మీరు గుర్తుపెట్టుకోండని కోరుతున్నాను. మిగిలిన అంశాలను కూడా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు సంబందించినటువంటివి తప్పకుండా అమలు కావాలి స్వామినాధన్ గారు ఇచ్చినటువంటి రిపోర్ట్సు ఏవైతే వున్నాయో వాటిని తప్పకుండా అమలులోకి తీసుకొని రావాలని. కచ్చితంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాము. ఆ యు.పి.ఏ ప్రభుత్వం స్వామినాధన్ గారి కమీషన్ వేసింది కాబట్టి. ఈ రోజు యం.యస్.పి లు పెంచడానికి ఒక శాస్త్రీయత, కొలబద్ద తీసుకు వచ్చాంది కాబట్టి. అందరూ మాట్లాడగలుగుతున్నారు. నాకు కూడా సంతోషమేసోంది. ఈ రోజు స్వామినాధన్ రిపోర్టును అమలు పరచాలని, ప్రతిపక్షాలు కూడా అడుగుతున్నాయి. ఒక రైతుగా నిజంగా సంతోషిస్తున్నాను. ఇది అమలుపరచడానికి మనమందరం కూడా చిత్తశుధితో పని చేయవలసిన అవసరం వుందని నేను కోరుతున్నాను. ఈ రోజు రైతుల ఖర్చులు తగ్గించడం కోసం పబ్లిక్ ఇన్‌వెస్ట్‌మెంట్ చాలా ఎక్కువ పెడుతున్నాం, వాళ్లను కూడా మోటివేట్ చేస్తున్నాం, కాని ఎంత తగ్గంచడానికి ప్రయత్నం చేసిన కొన్ని పెరిగి పోతున్నాయి.
ఉ. 9.10

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (కుప్పం ): ముఖ్యమంత్రిగారు చెప్పిన విషయం ఈ రోజు వచ్చిన సబ్జెక్టు కాదు. మొదటి రోజునే దీని మీద అడ్జార్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. మొదటి రోజున సభ కూడా జరుగలేదు. తరువాత చర్చకు వచ్చింది. ఆ రోజు బిఎసిలో కూడా ముఖ్యమంత్రి గారు చెప్పింది నిన్న వుంటామని చెప్పారు. నేను ఒక రోజే పులివెందులకు పోవాలంటే, నోముల నర్సింహయ్య వాళ్లందరూ కూడా ఒకరోజు ఎక్స్టెండ్ చేయమంటే నేను ఈ విధంగా జరుగుతుంది అని ఆ రోజు కూడా కమిట్ కాలేదు, చెప్పలేదు. నిన్న అడుగుతున్నాను మేము ఎందుకు ధర్నా చేశాము? నిన్న ఉదయం నుంచి మాట్లాడాము. మిమ్మల్ని డిమాండ్ చేశాము. మీరు నిన్ననే సమాధానం చెప్పిస్తామని అన్నారు. రెండుగంటల సమయంలో మంత్రిగారు రెండు నిమిషాలు సమాధానం చెప్పడం ప్రారంభించి రెండున్నరకి ఆయన అర్ధాంతరంగా

అగకుండాపోయే పరిస్థితిలో పేనల్ ఛైర్మన్ అడ్జార్న్ చేసుకునే పరిస్థితి వచ్చింది. అధ్యక్షా, నిన్నే ఈ సబ్జెక్టుకు న్యాయం చేసుంటే ఈ రోజు ఈ పరిస్థితి వచ్చేది కాదు. నిన్నంతా ఇక్కడే వుండి ధర్నా ఎందుకు చేశాము? ఇక్కడే ఎందుకు పడుకున్నాము? ముఖ్యమంత్రిగారు ఈ రోజు పులివెందులకు వెళుతున్నారు. పులివెందులకు వెళుతూ కూడా దీనికి న్యాయం చేయడం లేదు. ఒక్క మాట చెప్పమనండి, వరి ధాన్యానికి వెయ్యి రూపాయలు మద్దతు ధర నేను ఇప్పిస్తున్నాను అని చెప్పేసి వెళ్లి పొమ్మనండి మాకేవిధమైన అభ్యంతరం లేదు. అదే కాకుండా ప్రత్తి కూడా వుంది. నేను ఈ ప్రభుత్వాన్ని ఒకే ఒక విషయం అడుగుతున్నాను. ఇంతవరకు పెద్దఎత్తున వ్యవసాయ శాఖా మంత్రి గారు మేము ఏమేమి చేశామని చెప్పారు.

మిస్టర్ స్పీకర్ : చంద్రబాబునాయుడు గారు రిప్లై రానివ్వండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : ఒకే ఒక్క నిమిషం అధ్యక్షా,

(తెలుగుదేశం పార్టీ ఫ్లోర్ లీడర్ చంద్రబాబు నాయుడు గారికి మాట్లాడడానికి అవకాశం యివ్వాలంటూ తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అంతరాయం )

అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పాల్సింది ఒకటుంది. ముఖ్యంగా ఈ రోజు....

(INTERRUPTIONS)

MR. SPEAKER : One suggestion he wants to make. Please sit down. I am closing after that.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం నిన్న పార్లమెంట్‌కు చెప్పిన సమాధానంలో ఆంధ్రప్రదేశ్ రైతాంగం యొక్క సగటు రుణం ప్రతి సంవత్సరం రు. 23,965, సగటు ఆదాయం రు. 19,608 గా వుంది. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేదు రు. 4,357 సగటున ప్రతి ఒక్కరికి, ప్రతి సంవత్సరం వ్యవసాయం చేసినందు వల్ల అప్పు మిగులుతూ వుంది, నష్టం వస్తూ వుంది. దీనికి సమాధానం చెప్పాల్సిన అవసరం వుంది. మన తరువాత చూస్తే ఈ రోజు కేంద్రంలో రాజస్థాన్‌కు రు. 396 రూపాయలు ఇస్తున్నారు. నేను అడుగుతున్నాను అధ్యక్షా, మీరు మూడున్నర సంవత్సరాలలో బ్రహ్మాండమైన నిర్ణయాలు తీసుకున్నారు. అన్ని నిర్ణయాలు తీసుకుంటే దేశంలో ఎక్కడా లేని విధంగా వ్యవసాయం చేసిన రైతులకు సగటున రు. 4,500 నష్టం వస్తూవుంది.

మిస్టర్ స్పీకర్ : చంద్రబాబునాయుడు గారు, ముఖ్యమంత్రిగారిని సమాధానం చెప్పనివ్వండి, Let the CM reply.

శ్రీ నారా చంద్రబాబునాయుడు : అధ్యక్షా, నేను ఈ ప్రభుత్వాన్ని అడుగుతున్నాను ఖరీఫ్ కంటే ముందుగా, ఇది నేను చెప్పింది కాదు. మీరు ఇచ్చిన రిపోర్టు ఇది. ముఖ్యమంత్రిగారూ మీరు దీనికి సమాధానం చెప్పాలి, ఇది నా రిపోర్టు కాదు. మీరు అడిగినది ధాన్యానికి రు. 660 ఇమ్మన్నారు, అదేవిధంగా మొక్కజొన్నకు రు. 6617, వేరు శనగకు రు. 1813, అదే విధంగా ప్రత్తికి రు. 2,339 అడిగారు. అధ్యక్షా, మేము గట్టిగా అడిగిన తరువాత ఈ రోజు మీరు రికమెండ్ చేసిన 5 పంటలు చూస్తే ధాన్యానికి సంబంధించి మీరు ఏం సమాధానం చెబుతారు అని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ః పూర్తి రిప్లై ప్రభుత్వం నుంచి రానివ్వండి. Let the reply come from the Hon'ble Chief Minister. చూడండి చంద్రబాబునాయుడు గారు గవర్నమెంట్ రిప్లై పూర్తిగా రాలేదు. ముఖ్యమంత్రిగారు రిప్లై ఇస్తున్నారు.

శ్రీ నారా చంద్రబాబునాయుడు ః మీరు ఖరీఫ్ ప్రారంభం కాకమునుపు ధాన్యానికి రు. 660 అడిగారు. ఈ రోజు మళ్లీ మేమంతా ఆందోళన చేసిన తరువాత దీనికి రు. 1088 రూపాయలు అడుగుతున్నారు. అదేవిధంగా మొక్కజొన్నకు రు. 617 అప్పుడు రికమెండ్ చేశాడు. ఇప్పుడు రు. 925 అడుగుతున్నారు. అదేవిధంగా పేరు శనగకు రు. 1813 అడిగారు ఇప్పుడు రు. 2750 అడుగుతున్నారు.

(అంతరాయం )

శ్రీ నాగం జనార్ధన్ రెడ్డి (నాగర్‌కర్నూల్) ః సార్ ఒక్క నిమిషం మాట్లాడన్వివండి.

మిస్టర్ స్పీకర్ ః చంద్రబాబు నాయుడు గారు, another reply will come.

శ్రీ నారా చంద్రబాబునాయుడు ః పత్తికి ఆ రోజు రు. 2380 అడిగారు, ఇప్పుడు రు. 3080 అడిగారు. నేను సూటిగా అడుగుతున్నాను, మీరు కేంద్రానికి ఏదైతే రికమెండ్ చేస్తున్నామో ఆ ధర ఇప్పిస్తామని మీరు ఒక్కసారి చెప్పండి.

మిస్టర్ స్పీకర్ ః సిఎం గారు సమాధానం చెబుతారండి . దయచేసి కూర్చోండి. Government reply is not yet over. ఇప్పుడు గవర్నమెంట్ రిప్లై రానివ్వండి Let the Government reply come. No, no, you made your point. చంద్రబాబునాయుడు గారు, let the Hon'ble Chief Minister reply, then definitely your point will be taken up. మీరు కూర్చోండి. మీరు అడిగిందేమిటి, గవర్నమెంట్ రిప్లై కావాలని చెప్పారు. Come on, you are a responsible leader. Kindly understand. Please complete now.

శ్రీ నారా చంద్రబాబునాయుడు ః అధ్యక్షా, నేను ముఖ్యమంత్రిగారిని ఒకటే రిక్వెస్ట్ చేస్తున్నాను. కేంద్రం గోధుమలకు రు. 1000 క్వింటాలుకు యిచ్చారు. వరి ధాన్యానికి మాత్రం రు. 645 ఇచ్చారు. ఈ సంవత్సరానికి బోనస్ అనేది శాశ్వతం కాదు, ముఖ్యమంత్రిగారికి కూడా ఆ విషయం తెలుసు. రు. 355 వ్యత్యాసం వుంది. దయచేసి చేతులెత్తి నమస్కారం పెడుతూ ముఖ్యమంత్రిగారిని కోరుకుంటున్నాను. 4500 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ముఖ్యమంత్రిగారు ఆలోచించండి. అన్ని రాజకీయపార్టీలు నిరవధిక నిరాహార దీక్ష చేశారు. రెండవది ఇఎన్‌పిఎ తరపున పెద్ద ర్యాలీ కూడా పెట్టాము. మేము కూడా మీకు సహకరిస్తాం, దయచేసి మీరు ఆలోచించండి. కేంద్రంపైన మీరు ఒత్తిడి తెచ్చి రు. 1000 మద్దతు ధర ఇప్పించమని అన్నాము, అది ఇప్పిస్తున్నారా లేదా? చెప్పండి. లేదంటే మీరు కూడా మాతో కలసి రండి. అందరం ఢిల్లీకి పోదాం, అక్కడే పడుకుందాం. మద్దతు ధర ఇచ్చే వరకు కేంద్రం పైన ఒత్తిడి తీసుకువచ్చి మనమందరం కూడా న్యాయం చేసే వరకు పోరాడదాము. ప్రత్తి రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. ఎంతోమంది రైతులు పస్తులు వుంటున్నారు. దయచేసి ముఖ్యమంత్రిగారు మరొక్కసారి ఆలోచించవలసిందిగా కోరుతూ, మంచి మనస్సుతో మీరు ముందుకు రండి. అధికారం ముఖ్యం కాదు, రైతాంగం ముఖ్యం అని

మరొక్కసారి గుర్తు చేస్తూ వరికి రు. 1000 మద్దతు ధర ఇవ్వమని, ఆ విధంగా ఇస్తారని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

MR. SPEAKER : Well, I think most of the clarifications are over now.

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : అధ్యక్షా, ఇవాళ కనీస మద్దతు ధరను గురించి చాలా పెద్ద చర్చ జరుగుతోంది. మరీ ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో. ఇవాళ అంతకుముందు ప్రొసీజరు గురించి రెండు చిన్న క్లారిఫికేషన్స్ చెప్పాలి. నిన్న సమధానం ఇచ్చే విషయంలో ప్రతిపక్షనాయకులు మాట్లాడారు. నాకు తెలిసినంత వరకు నిన్న సమాధానం ఇచ్చే విషయంలో కూడా అగ్రికల్చర్ మినిష్టరు గారు సమాధానం ఇచ్చే ప్రక్రియలో నోముల నర్సింహయ్య గారు అప్పుడు డిప్యూటీ స్పీకరు గారు చైర్‌లో వున్నారనుకుంటాను subject to correction. నేను విన్నది. సభ్యులు చాలా మంది లేరు, 3 గంటలు దాటిపోయింది సార్ అనే పద్ధతిలో ఒక సజెషన్ వస్తే అటువంటి సజెషన్ నోముల నర్సింహయ్య గారి నుంచి వస్తే మళ్లా దాని పైన డిప్యూటీ స్పీకరు గారు చర్చ రేపటికి వాయిదా వేశారే తప్ప, మేమైతే నిన్న చర్చలో సమాధానం చెప్పలేమనో, సమయం లేదనో మరో విషయం కాదు అనే విషయం మీకు మనవి చేస్తున్నాను. అధ్యక్షా, నేను ఒక 15 నిమిషాలు మాట్లాడి వెళ్లిపోయిన తరువాత మళ్లా ఇంకా చాలా చాలా విషయాలు వున్నాయి ఈ మినిమమ్ సపోర్టు ప్రైస్ గురించి. బేసిక్‌గా అధ్యక్షా, మినిమమ్ సపోర్టు ప్రైస్ అంటే కనీస మద్దతు ధర. ఈ కనీస మద్దతు ధర ఏవిధంగా డిసైడ్ చేస్తారంటే ఒక సిఐసిపి అనే ఆర్గనైజేషన్ వుంది. కమీషనర్ ఆఫ్ అగ్రికల్చర్ కాస్ట్స్ అండ్ ప్రైసెస్ (సి.ఎ.సి.పి.) వాళ్లు నిర్ణయిస్తారు. అంతకు ముందు చంద్రబాబానాయుడు గారు ముఖ్యమంత్రిగా వున్నపుడు కూడా అదే కనీస మద్దతు ధర ఏ విధంగా అడగాలి అని సిఏసిపినే రికమెండ్ చేస్తూ వుండేది. ఇవాళ మాటి మాటికి చంద్రబాబు నాయుడు గారు రు. 660 ఏవిధంగా రికమెండ్ చేశారు, ఏవిధంగా రికమెండ్ చేశారు అని అంటున్నారు, అదే సి.ఎ.సి.పి. పెద్దగా మా ప్రమేయం లేకుండానే చేసుకుపోతూ వుంటుంది.

శ్రీ ఇ. దయాకర్‌రావు (వర్ధన్నపేట): మీరు రికమెండ్ చేసి మేము చేశామని చెబుతున్నారు.

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి అభ్యంతరం )

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి : లేదు, లేదు. దయాకర్ అంతకుముందు 9 సంవత్సరాలు చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా వున్నపుడు ఏవిధంగా జరిగిందో అదే పద్ధతిలో జరుగుతూ వుంది అనే మాట కూడా అన్నాను కదా, దేశమంతా కూడా అదే పద్ధతిలో జరుగుతూ వుంది.

ఉ.9.20

దేశం అంతా కూడా అవిధంగా జరుగుతున్నది. నిజంగా కూడా పోయిన సంవత్సరం కనీస మద్దతు ధర 2006-07లో గ్రేడ్ ఎకి కనీసం 650 రూపాయలు వున్నది. ఈ 650 రూపాయలను సిఎస్‌పి లెక్క ప్రకారం మరో విధంగా 700 రూపాయలు చేయించే ప్రయత్నం చేస్తాము తప్పకుండా అవుతుందని అనుకుంటున్నాను. కరీంనగర్ జిల్లా హుజూరాబాదు వెళ్లినప్పుడు చెబితే, ఆ జిల్లాకు సంబంధించిన మంత్రులు జీవన్‌రెడ్డిగారు, రత్నాకరరావుగారు ఇద్దరు ఉన్నారు. ఆ రోజు 650 రూపాయల నుంచి, నేను 700 రూపాయలు మద్దతు ధర ఇప్పించే ప్రయత్నం చేస్తున్నాము అవి మేము అంటే ఎందుకంటే తెలుగుదేశం పార్టీ అధికారంలో ఇక్కడ ఉన్నప్పుడు, ఎన్‌డిఎ ప్రభుత్వం కేంద్రంలో ఉన్నప్పుడు ప్రతి సంవత్సరం 10, 20 రూపాయలు, ఎక్కువ అంటే 30 రూపాయలు ఒక్క సంవత్సరం పెరిగింది, ఎప్పుడు పెరగలేదు. ఎప్పుడు 10, 20 రూపాయలు పెరిగేది. ఇన్‌ఫ్లేషన్ సంగతి మీకు తెలిస్తే ఇబ్బంది లేదే. ఈ రోజు కూడా ఇన్‌ఫ్లేషన్ ఈజ్

లెస్ ద్యాన్ 3.5 శాతం, అట్లా ఇట్లా మాట్లాడితే ఊరికే నోరుందని చెప్పి ఏదంటే అది మాట్లాడితే, ఆరోజు 700 రూపాయలు కనీస మద్దతు ధర తెప్పించే ప్రయత్నం చేస్తున్నాము అంటే ఆ వేదికపైన ఏ ఒక్కరు నిజమా అని చెప్పి నమ్మలేదు. ఆ రోజు వార్తాపత్రికలు 700 రూపాయలు వస్తుందని చాలా ఆశాభావంతో చెప్పారని పేపర్లు కూడా రాసాయి. ఎందుకు జరిగింది అంటే ఇంతకుముందు ఉన్న పద్ధతులు ఉన్న విధంగా జరుగుతుంది కాని ఒక్కటి మటుకు నిజం . నేను కేవలం సబ్జెక్టుపైనే మాట్లాడుతున్నాను, నేను రాజకీయం గురించి మాట్లాడడం లేదు. ఒక్కటి నిజం గడచిన మూడు దశాబ్దాలు నాలుగు దశాబ్దాలు లెక్కలోకి తీసుకుంటే సాధారణ రైతు పరిస్థితి ఇంతకుముందు కంటే కూడా ఇంకా దిగజారింది. ఏదో ఒక విధంగా రైతుకు సంబందించిన అంటే అర్థం ఏమిటి, రైతుకు సంబంధించిన ఆదాయం ఎక్కడ నుంచి వస్తుంది. తాను ఉత్పత్తి చేసే వ్యవసాయ ఉత్పత్తులపైన వస్తుంది. ఆ వ్యవసాయ ఉత్పత్తులకు సంబంధించి కనీసం మద్దతు ధర అనండి లేకపోతే గిట్టుబాటు ధర అనుకోండి, మరొకటి అనండి మార్కెటు ధర అనుకోండి, ఏదో విధంగా తనకు మంచి ధర రావాలి. తన పొలంలో ఉత్పత్తి అయ్యే ఉత్పత్తులు బాగా రావాలి. ఈ రెండింటిలో ఏది తక్కువ వచ్చిన ఉత్పత్తులు బాగా రావాలంటే దానికి సంబంధంచిన ఇన్‌పుట్ కాస్టు తక్కువగా వుండేలా చూసుకుంటూ మంచి ఇన్‌పుట్సు కూడా చేయవలసిన అవసరం వున్నది. ఫర్ ఎగ్జాంపుల్ మంచి విత్తనం కావాలి, ఫెర్టిలైజర్సు కావలసిన మేరకు వుండాలి ఫెస్టిసైడ్సు ఎక్కువ వుండ కూడదు తక్కువ వుండకూడదు అవసరమైన మేరకు ఫెస్టిసైడ్సు వాడాలి. మంచి ప్రాక్టీసెస్ ఉండాలి. ప్రొడక్టివిటి పెరగాలి, ఇవి అన్ని వుంటేనే ప్రొడక్టివిటి పెరుగుతుంది. ప్రొడక్టివిటి బాగా పెరగాలంటే మన ఎక్స్‌పీరియన్సు ఏమిటి? తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న 9 సంవత్సరాలలో, చంద్రబాబునాయుడుగారు ఒప్పుకుంటున్నారు మన అందరికి కూడా తెలిసిందే, 7 సంవత్సరాలు కరువు వచ్చింది. ప్రకృతి వైపరీత్యాలవల్ల పైర్లు సక్రమంగా పండగపోతే ఆ పైరుకు ప్రొటక్షన్ ఏ విధంగా వస్తుంది? ఆ పైరు ప్రొటక్షన్ రావాలంటే ప్రొటక్షన్ ఫెసిలిటి తప్పనిసరిగా ఉండాలి. కనీసం ఐ.డి. ఇరిగేషన్ అన్ని ఇప్పించగల్గిన పరిస్థితి ఉండాలి. అటువంటి ఐ.డి. ఇప్పించడం కోసమైనా జలయజ్ఞం కార్యక్రమం కూడా మొదలు పెట్టడం జరిగింది. ఇంతకుముందు మా రఘువీరారెడ్డిగారు చెప్పారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండగా హార్టీ కల్చర్, ఇరిగేషన్, యానిమల్ హజ్‌బెండరీ, ఫిషరీస్ ఇవి అన్ని కూడా కలిపి 4400 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టింది. మేము అధికారంలోకి వచ్చిన తరువాత సంవత్సరం, సంవత్సరం పెరుగుతూ ఈ సంవత్సరం బడ్జెటులో 22 వేల కోట్ల రూపాయలు ప్రొవైడ్ చేశాము. ఈ 22 వేల కోట్ల రూపాయలలో 13 వేల కోట్ల రూపాయలు ఇరిగేషన్ కూడా వుంది. ఇరిగేషన్‌కు అవసరం, మేము ప్రత్యేకంగా చెప్పవలసిన పనిలేదు. ఆ విధంగా వీలున్నంత ఎక్కువగా వ్యవసాయం మీద ఇరిగేషన్ మీద పెట్టుబడులు పెట్టారు. రైతును ఆదుకొనే ప్రయత్నం బాగా చేస్తున్నాము. ఈ విధంగా మేము చేయగల్గుతున్నాము కాబట్టి ఈరోజు చూడండి రైతుకు సంబంధించి కనీసం ఉచిత కరెంటు ఇవ్వడం ఇన్‌పుట్సు కాస్టు ఎంతో కొంత తగ్గిందా లేదా? ఇవాళ వరి పండిస్తున్నారు అంటే కోటి ఎకరాలకు సంబంధించి వరి పండిస్తున్నారు. రాష్ట్రంలో దాదాపు అంటే 40 లక్షల హెక్టార్లాలో వరి పండించే వాళ్లు ఉన్నారు. ఇవాళ సగం మంది 40 శాతం బావుల క్రింద పండించే వాళ్లు ఉన్నారు. బావుల క్రింద వరి పండించే వాళ్లకు ఇన్‌పుట్సు కాస్టు తగ్గిందా లేదా? గడిచిన 3,4 సంవత్సరాలలో ఒక్క ఎకరం ఎక్కడ ఎండిపోకుండా యూనిట్ 8 రూపాయలకు కరెంటు కొని పోయిన సంవత్సరం దాదాపు 2500 కోట్ల రూపాయలు కాస్టు ఆ ధర మొత్తం సబ్సిడి కలిపి ఇస్తున్నాము. తెలుగుదేశం పార్టీ అధికారంలో వున్నప్పుడు 2003 సంవత్సరం జనవరి నెల నుంచి 7 గంటలు కరెంటు ఇస్తున్నారు. వాళ్లు ఇచ్చిన 2003 సంవత్సరం జనవరి నెల నుంచి ఇచ్చిన 7 గంటలు కరెంటు మేము ఇస్తున్నామా ? లేదా? కాదంటే ఎ ట్లా? దీనిపైన ప్రభుత్వం తరుపున ఎటువంటి విచారణకైనా సిద్దంగా ఉన్నాము. మీరు అధికారంలో వున్నప్పుడు 2003 జనవరి నెల నుంచి 7 గంటలు కరెంటు ఇవ్వడం

ఆనవాయితీ చేశారు. జనార్దన్ నిజాన్ని దాచే దానికి ప్రయత్నం చేస్తే ఏమి పద్ధతి, నిజాన్ని దాచలేరు మీరు, సూర్యుడికి అరచేయి అడ్డం పెట్టి సూర్యుడు కనపడకుండా వుండమంటే ఉంటాడయ్యా, ఉండడు, నిజాన్ని ఏ విధంగా దాస్తారండి? మళ్లీ చెబుతున్నాను అసెంబ్లీలో రాష్ట్ర ముఖ్యమంత్రిగా అధికారికంగా చెబుతున్నాను, 2003 సంవత్సరం జనవరి నెల నుంచి కేవలం 7 గంటలు కరెంటు ఇవ్వడం ఆనవాయితీ చేశారు, చేశారు, చేశారు, ఖచ్చితంగా చెబుతున్నాను. ఆ రోజు కరెంటు 7 గంటలకు ఇవ్వడానికి మీరు హార్సు పవర్ 350, 450, 550 రూపాయలు ఒక్క హార్సుపవర్‌కు డబ్బులు వసూలు చేశారు. ఆ రోజు ఈ రోజుకు తేడా ఏమంటే అంత కంటే నాణ్యమైన కరెంటు, అంతకంటే ఒక్క గంట కూడా తగ్గని కరెంటు, ఆ రోజు ఈ రోజుకు తేడా ఏమంటే మేము ఒక్క రూపాయి వసూలు చేయకుండా పూర్తిగా ఉచితంగా గడిచిన మూడున్నర సంవత్సరాలుగా ఇచ్చామా ? లేదా?
ఉ.9.30

ఆ విధంగా ఇన్‌పుట్స్ కాస్ట్ తగ్గిస్తున్నామండీ ! అట్లాగే 16 జిల్లాల్లో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే, రూ. 2 వేల కోట్ల మేరకు వడ్డీ రాయితీ ఇచ్చాము. మరో వైపు రైతుకు కావలసినంత రుణాలు విరివిగా పంపిణీ చేయిస్తున్నాము. బ్యాంకుల ద్వారా ఇచ్చే ఋణం మీద వడ్డీ రేటు 13 నుండి 14 శాతం ఉండేదా లేదా? ఈ రోజు బ్యాంకులు ఇచ్చే ఋణాల మీద వడ్డీ ఏడు శాతం అయిందా లేదా? అదే విధంగా కోఆపరేటివ్ రుణాల మీద అయిదు శాతం వడ్డీ ఇస్తున్నామా లేదా? అధ్యక్షా, మేము ఆ విధంగా .........

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

సీడ్స్ సబ్సిడీ, ఇన్‌పుట్స్ సబ్సిడీ డిటేల్స్ అన్నీ మళ్లీ మంత్రిగారు చెపుతారు నేను చెప్పిన తర్వాత. దీనికి సంబంధించి మేము ఇంకా ఏ ఏ విధంగా ఖర్చులు తగ్గించాము, ఏ విధంగా ప్రొడక్టివిటీ పెంచాము అనే విషయాలు గురించి వారు చెపుతారు. కాని ఇన్ని చేసిన తర్వాత కూడా మీరు అడగవచ్చు –Are you satisfied with what the farmer is getting to-day? Are you satisfied with the situation of to-day? ఈవేళ రైతు యొక్క పరిస్థితి గురించి మీరు సంతృప్తిగా ఉన్నారా మీరు అని మమ్మల్ని అడిగితే, లేదూ లేదూ లేదూ అని ఖచ్చితంగా అంటాము.

కనీస మద్ధతు ధర విషయానికి వద్దాము. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న 1999వ సంవత్సరంలో రెండవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత వరి కనీస మద్ధతు ధర రూ.520 ఉండేది గ్రేడ్ – A వెరైటీకి. మన రాష్ట్రంలో పండించే వరిలో దాదాపు 60 శాతం గ్రేడ్– ఏ వెరైటే అనుకుంటా ! తెలుగుదేశం పార్టీ రెండవసారి 1999 సం.లో అధికారంలోకి వచ్చినపుడు గ్రేడ్ –ఏకు సంబంధించి వరి మద్ధతు ధర రూ. 520 లు ఉండేది.......

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

పోనీ, 2003-04 సంవత్సరానికే వద్దాము. 2003-04 సంవత్సరంలో అంటే అంతకు ముందు వారు అధికారంలో ఉన్న ఆ అయిదు సంవత్సరాల్లో వారు కనీస మద్ధతు ధరను రూ. 580 లు వరకు పెంచగలిగారు. అంటే రూ. 520 నుండి రూ.580 లు వరకు పెంచారు. అంటే తేడా ఎంత అధ్యక్షా? రూ. 60 లు పెంచారు వాళ్ల అయిదు సంవత్సరాల పరిపాలనలో. ఈ అయిదు సంవత్సరాల్లో రాష్ట్రంలో అధికారంలో ఉన్నది వారే. వీరు చెప్పినట్లల్లా ......

(శ్రీ ఇ. దయాకర్‌రావు నుండి అంతరాయం)
వ్యవహరించే ఎన్‌డిఏ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉంది. అవునా, కాదా? అధ్యక్షా, వారు ఆ విధంగా కేంద్రంలో చక్రం తిప్పడానికి అవకాశం ఉండి కూడా, వారు వరి మద్దతు ధర విషయంలో సాధించిన ఘనత ఆ అయిదు సంవత్సరాల్లో రూ. 60 లు పెంచగలిగారు. కాని మేము అధికారంలోకి వచ్చిన ఈ మూడున్నర సంవత్సరాల కాలంలో 2004-05 లో రూ. 590 లు ఉంటే, అది ఈవేళ రూ. 775 లు అయింది. రూ. 775 లో నుండి రూ. 590 లు తీసివేస్తే, ఈ మూడు సంవత్సరాల్లో మేము అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం పెంచిన వరి మద్దతు ధర రూ. 185.......

(అధికారపక్షం నుండి చప్పట్లు)
వారు అధికారంలో ఉన్న అంతకు ముందు అయిదు సంవత్సరాల్లో పెంచింది రూ. 60 లు అయితే, మేము అధికారంలోకి వచ్చిన ఈ మూడున్నర ఏళ్లల్లో పెంచగల్గింది రూ. 185.......

(ఈ దశలో డా.ఎన్. జనార్ధన రెడ్డి నుండి తీవ్ర అంతరాయం. కూర్చొమని కాంగ్రెస్ పార్టీకి చెందిన సభ్యుల నుండి పదే పదే విజ్ఞప్తి )

మిస్టర్‌స్పీకర్ : జనార్ధన రెడ్డిగారూ, Please sit down . constant interruptions అయితే సబ్జెక్టు డీవియేట్ అయిపోతుంది టోటల్‌గా. దానివల్ల ఈ అంశంపై న్యాయం జరగదు. You want the subject to be deviated? Please sit down. Let the Chief Minister reply. Please sit down.

(డా.ఎన్. జనార్ధన రెడ్డి నుండి తిరిగి అంతరాయం)
ముఖ్యమంత్రిగారు చెపుతున్నారు. మీరు కూర్చోండి. ప్లీజ్ సిట్ డౌన్.. Are you serious? మీరు ఈ ఇష్యూ మీద సీరియస్‌గా ఉన్నారా లేదా? What is this?

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : చంద్రబాబునాయుడుగారు అనచ్చు. ఈ రూ. 185 లో మొన్న ఇచ్చిన రూ. 50 లు మా వల్లే వచ్చిందని అనుకోవచ్చు. నాకేమి అభ్యంతరం లేదు. ఆ క్రెడిట్ వారికే ఇద్దాము. ఈ రూ. 185 లో వారం, పది రోజుల క్రితం కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన రూ. 50 బోనస్ క్రెడిట్ వాళ్లకే ఇద్దాము.....

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)
వద్దా మీకు?.....చెప్పండి. మానేస్తా. వద్దంటే మానేస్తా. లేదూ, ఈ రూ. 50 లు కూడా మీరు ఒత్తిడి చేసినందు వల్లే, మీరు ప్రధానమంత్రి దగ్గరకు వెళ్లి కొంత భంగపడినా, మరో విధంగా అయినా బెదిరించో, అదిరించో చేసినందు వల్లే వచ్చింది అనుకున్నా .....

(అంతరాయం)
కాదా? మీ ఇష్టం. దానికి సంబంధించిన క్రెడిట్ మీరు తీసుకుంటామన్నా మంచిదే. లేదూ అన్నా మంచిదే. అధ్యక్షా, వాళ్లు ఈ రూ. 50 లకు సంబంధించి క్రెడిట్‌ను వాళ్లే తీసుకుంటామంటే, నేను ఒక విషయం

మనవి చేస్తున్నాను. ఈ రూ. 775 లే కాకుండా, మరో రూ. 225 లు పెంచే దానికి సంబంధించి క్రెడిట్ కూడా మీరే తీసుకోండి. లేదంటే, ఒకటి దయచేసి అందరూ గమనించవలసిన అవసరం ఉంది. ఈ సంవత్సరం గోధుమలకు వరికి ఇచ్చిన మద్ధతు ధరను కంపేర్ చేస్తాను. ఈ సంవత్సరం గోధుమలకు ఉన్న కనీస మద్ధతు ధర రూ. 1000 లు కాదు, కాదు, కాదు, కాదు. ఈ సంవత్సరం గోధుమలకు ఉన్న కనీస మద్ధతు ధర రూ. 850 మటుకే. గోధుమలకు సంబంధించి రూ. 1000 లు కనీస మద్ధతు ధర ప్రకటించింది ఈ సంవత్సరానికి కాదు, అది వచ్చే సంవత్సరానికి .........

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

వినండి సార్, నేను చెప్పేది పూర్తిగా వినండి.......

MR. SPEAKER : Let him speak..దయచేసి మీరు కూర్చోండి.

డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి : అధ్యక్షా, నేను మళ్లా మనవి చేస్తున్నాను. ఈ సంవత్సరం వరికి సంబంధించి కనీస మద్ధతు ధర రూ. 775 ప్రకటిస్తే, ఈ సంవత్సరం గోధుమలకు సంబంధించి రూ. 850 లు కనీస మద్ధతు ధర ఉంటే, గోధుమలకు, వరికి ఉన్న తేడా రూ. 75 లు మాత్రమే. పది సంవత్సరాల క్రితం గోధుమలకు, వరికి ఉన్న కనీస మద్ధతు ధర దాదాపు ఒకే రేటు ఉండేది. కేవలం 1996-97 సంవత్సరం నుండే గోధుమల మద్ధతు ధర పెరుగుతూ వస్తోంది. వరి ధర మాత్రం ఆ దామాషాలో పెరగలేదు. 1996-97 లో గోధుమల కనీస మద్ధతు ధర రూ. 380లు. ఆ సంవత్సరం వరి ధాన్యానికి అంటే ముతక ధాన్యానికి రూ. 380 లే ఉండేది. సూపర్ ఫైన్ వెరైటీకి అయితే రూ. 415, మామూలు ఫైన్ అయితే రూ. 395 అంటే యావరేజ్ వేసుకున్నా రూ. 400 ఉండేది ఆ సంవత్సరం. గ్రేడ్ -ఏ వెరైటీ అనుకుంటే కూడా రూ. 400 లు ఉండేది. 1996-97 సం.లో గోధుమల కంటే వరి కనీస మద్ధతు ధర పెరిగితే, 1997-98 సం.లో గ్రేడ్ -ఏ వరి ధాన్యానికి రూ. 445 లు ఉండేది. గోధుమలకు రూ. 475. గోధుమలకు వరి ధాన్యం కంటే ఎక్కువగా కనీస మద్ధతు ధర ఇచ్చే ఆనవాయితీ 1997-98 సంవత్సరంలో జరిగింది.

ఉ.9.40

అది 2002-03కు వచ్చేసరికే రూ.560 - 610. అంటే రూ.50 పెరిగింది. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న చివరి సంవత్సరం గోధుమలకు వరి ధాన్యం ఫైన్ వెరైటి కనీస మద్దతు ధర రూ.50. గోధుమలకు ఎక్కువ ఉండేది. ఇది కొత్తగా వచ్చింది కాదు. ఆ రోజు ఇక్కడ అధికారంలో ఉన్నది ఎవరు? 1996-97 నుంచి 2003-04 వరకు ఎవరున్నారు? ఈ రాష్ట్రంలో ప్రభుత్వంలో ఉన్నవారు చెప్పినట్లు నడుచుకునే కేంద్ర ప్రభుత్వం అధికారంలో ఉందా లేదా? అటువంటి పరిస్థితులలో ఇదేదో మేము తప్పు చేసినట్లు చెప్పడం ఏ మాత్రం భావ్యం కాదు. నేను ఒక విషయం సంపూర్ణంగా ఒప్పుకుంటున్నాను. అధ్యక్షా, రైతాంగానికి సంబంధించిన ఇబ్బందుల గురించి మాకు పూర్తిగా అవగాహన ఉంది, ఆలోచన ఉంది కాబట్టి గడచిన మూడున్నర సంవత్సరాలలో ఈ రాష్ట్రంలో కాంగ్రెసు ప్రభుత్వం తీసుకున్న మంచి కార్యక్రమాలు, చర్యల వల్ల ఈవేళ మొత్తం భారత దేశం అంతా రైతులను గురించి మాట్లాడే పరిస్థితి తీసుకువచ్చాం. Forecast is now on agriculture. మూడు సంవత్సరాల క్రితం ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలో ఉండి, ఇక్కడ తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నపుడు వ్యవసాయానికి, తదితర రంగాలకు సంబంధించిన పెరుగుదల కేవలం 2 శాతం ఉంటే, ఈ వేళ అది 4 శాతానికి పెరిగిందా లేదా అని అడుగుతున్నాను. కాని మీరనవచ్చు, 4

శాతమే అయింది కదా ఇంకా పెరగాలి కదా, ఇండస్ట్రీకి 8 శాతం పెరుగుతోంది, సర్వీసెస్‌కు 10 నుంచి 12 శాతం పెరుగుతోంది, అదే విధంగా వ్యవసాయానికి పెరుగుదల ఉండాలి అంటే నేను ఒప్పుకుంటాను. వ్యవసాయం, తదితర రంగాలకు సంబంధించిన పెరుగుదల బాగా పెరగాలి. వ్యవసాయ రంగంలో పెరుగుదల అనుకున్నంత రాకపోతే, దానికి తోడు హార్టీకల్చర్, చేపల పెంపకం గాని పండ్ల తోటల పెంపకం, పశువుల పెంపకం గాని, గొర్రెల పెంపకం గాని, కోళ్ల పెంపకం గాని ఇవన్నీ చేసి, వ్యవసాయాన్ని ఒక లాభసాటి వ్యాపకంగా చేయాలనే మా ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. ఆ కార్యక్రమం మేము చేస్తున్నామా లేదా? ఎవరైనా భారత దేశంలో ఊహించి ఉంటారా? రూ.500 కోట్లు అడిషనల్ ప్లాను యానిమల్ హస్బండరీకి ఇచ్చిన ప్రభుత్వం ఇంకొకటి భారత దేశంలో ఉందా? ఒకే ఒక సంవత్సరంలో 1 లక్షా 32 వేల హైబ్రిడ్ పశువులను ఇతర రాష్ట్రాల నుంచి తెప్పించిన ఘనత మాది. ఇంతకు ముందు ఇందులో 10వ భాగం ఈ రాష్ట్రంలో చేసిందా ఏ ప్రభుత్వమైనా?

అధ్యక్షా, ఇదేదో నేను పంచె కట్టుకున్నాను కాబట్టి నేను రైతును, ఆయన ప్యాంటు కట్టుకు వచ్చాడు కాబట్టి రైతు కాడు అని నేను అనడం లేదు. నేను అనడం లేదు. ఆయన రైతా కాదా, నేను రైతా కాదా అనేది రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. నేను పంచె కడితే రైతును అవునా కాదా అని మాట్లాడుతున్నారు, మరి ఆయన ప్యాంటు వేసుకుని ఎందుకు రావాలి? ఇంకేమైనా మాట్లాడితే రాజకీయం చేసినట్లు, ఎదురు దాడి చేసినట్లు అవుతుంది. నేను ఒక్కటి మనవి చేస్తున్నాను. ఈ వేళ మా సిన్సియారిటీని, నా ప్రభుత్వానికి సంబంధించి చిత్తశుద్ధిని చూసి, రాష్ట్ర ప్రజలందరూ సంతోషిస్తున్నారు. ప్రజలే కాదు అధ్యక్షా, భగవంతుడు కూడా మా పట్ల, రాష్ట్రం పట్ల దయ చూపిస్తున్నాడు. అందుకే ఇంత మంచి వర్షాలు వస్తున్నాయి. చిత్తశుద్ధి ఉంది మాకు. మేము చేసిన పనులు మంచిగా ఉన్నాయని దేవుడు కూడా గుర్తించాడు. కాదంటారా?

అధ్యక్షా, నేను ఇంకా చాలా సేపు ఉండి, చాలా విషయాలు చెప్పాలని ఆలోచన చేశాను గాని, అధ్యక్షా, ఈ వేళ అన్ని పార్టీలలో మంచి అవకాశం వచ్చింది. అప్పుడున్న పరిస్థితులను బట్టి ఇతర దేశాల నుంచి గోధుమలను దిగుమతి చేసుకుంటే రూ.1600 క్వింటాలుకు అవుతున్నాయి. రూ.1600 ఇచ్చి ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకోవడానికి బదులు రూ.1000 ఇచ్చినప్పటికీ ఫరవాలేదని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుని గోధుమలకు పెంచింది. దానిని వాడుకుని వరితో బాటు మొక్కజొన్న గాని, చెరుకు గాని, వేరుసెనగ గాని అన్ని ధాన్యాలకు ఈ రాష్ట్రంలో ప్రధానంగా పండుతున్న 13 వేర్వేరు ధాన్యాలకు సంబంధించి కనీస మద్దతు ధర ఎంత ఎక్కువగా పెంచగలిగితే అంత రైతాంగం బాగుపడతారని అన్ని పార్టీలకు సంబంధించిన అభిప్రాయం. I whole heartedly welcome it. తప్పనిసరిగా చేయాల్సిందే. మార్కెట్ కండిషన్సును చూసుకుని మార్కెట్‌లో రూపాయో రెండు రూపాయలో కేజీకీ పెరుగుతాయని అంటే, ఒక్కొక్క సారి తప్పనిసరి పరిస్థితులలో పెరుగుతాయేమో, గాని రైతు అనేవాడు తాను చేసిన ఉత్పత్తికి సంబంధించి ప్రతి సంవత్సరం చేసిన ఖర్చు చేతికి రాకపోతే, తాను వీధిన పడ్డ పరిస్థితులలో మొత్తం వ్యవసాయం ఇబ్బందులలో పడుతుందని, అట్టి పరిస్థితి రాకూడదని, ప్రభుత్వానికి మిగిలిన అన్ని ప్రతిపక్ష పార్టీలకు ఉన్నట్టే ప్రగాఢమైన విశ్వాసం ఉంది అధ్యక్షా. మార్కెట్‌లో అంతో ఇంతో ధరలు పెరిగినప్పటికీ ఇది తప్పనే తప్పదని మిగిలిన వాళ్లు ఎట్లా అనుకుంటున్నారో మేమూ అట్లాగే అనుకుంటున్నాం. అందుకే ఈ కనీస మద్దతు ధర వచ్చే సంవత్సరానికి కైనా వరికి రూ.1000 సాధించుకోవాలని. వరి ధాన్యంతో బాటు మిగిలిన అన్ని ధాన్యాలకు, పైర్లకు స్వామినాథన్ కమిషన్ రికమెండేషను చేసినట్లు ప్రొడక్షను కాస్టు పై కనీసం 50 శాతం అదనంగా ఉంటే తప్ప చాలా చాలా ఇబ్బందికర పరిస్థితులలో రైతు పని చేస్తూ ఉంటాడు. మాన్సూన్స్ సరిగా ఉండవు. వర్షాలు పడవు. తెగుళ్ల వంటి వచ్చి ఇబ్బందులు పెడతాయి కొన్ని ప్రాంతాలలో. జనరల్‌గా ప్రొడక్షను కాస్టు కంటే 50 శాతం ఎక్కువ

ఉంటే తప్ప రైతన్న వాడు బ్రతికి బట్ట కట్ట లేడు అని స్వామినాధన్ కమిషన్ భావించినట్లే, ఈ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతుంది. సభ్యులందరూ ఒప్పుకుంటే, ఈ అసెంబ్లీ ఒక తీర్మానం పాస్ చేసి, వరి ధాన్యంతో బాటు రాష్ట్రంలో ప్రధానంగా పండుతున్న ప్రతి ఇతర ఆహార ఉత్పత్తికి ధరలు ఏ విధంగా పెంచాలనేది తీర్మానం ఫైనలైజ్ చేశాము. అగ్రికల్చర్ మినిస్టరు గారు మూవ్ చేసే కార్యక్రమం చేయాల్సిందిగా కోరుతున్నాను. నా వరకు ఈ ప్రభుత్వం వరకు ప్రతి విషయంలోను మిగిలిన అన్ని ప్రతిపక్ష పార్టీలకు సంబంధించి వారు కోరిన విధంగా అఖిల పక్షాన్ని ఢిల్లీ తీసుకుపోవడానికి నాకు అభ్యంతరం అంటూ ఏమీ లేదు. ఆ రోజు లైటర్‌వీన్‌లో అవసరం లేదు, నేను పోతున్నాను కదా అన్నాను. వాస్తవమే. కాదనడం లేదు. కాని అందరూ పోతే మంచిది అంటే నాకు అభ్యంతరం లేదు. తీసుకుపోతాను.

కాని ఈ వేళ అయితే నేను మాట్లాడేది ఇంకా కంప్లీట్ కాలేదు. చాలా చాలా విషయాలున్నాయి. వ్యవసాయ శాఖ మంత్రి గారు మాట్లాడతారు. అట్లాగే మాట్లాడేక ఈ రిజల్యూషన్ పాస్ చేయించేలా చూడాలని కోరుతున్నాను. ఇప్పటికే కాలాతీతం అయింది. యురేనియం మైనింగ్‌కు సంబంధించి ఫౌండేషన్ కార్యక్రమం పులివెందులలో ఉంది. ఇది కేంద్ర ప్రభుత్వ కార్యక్రమం కాబట్టి బాగా లేట్ చేయడం బాగుండదు. మర్యాదగా ఉండదు కాబట్టి నేను పోవలసి ఉంటుందని మనవి చేస్తున్నాను.
ఉ.9.50

ఈ రాష్ట్ర ప్రభుత్వం నూటికి నూరు శాతం రైతులకు సంబంధించిన ప్రయోజనాలను సాధించే విషయంలో పూర్తిగా పనిచేస్తుంది. గడచిన మూడున్నర సంవత్సరాలుగా మేము కల్పించిన ప్రయోజనాలు బాగానే వున్నా ఇంకా చేయాలి, ఇంకా కనీస మద్దతు ధరను పెంచాలి, ఇప్పటికీ రైతులు ఇబ్బందులలో వున్నారు, తాను పండించిన పంటకు ఖర్చులు పోను, నష్టాలు పోను రైతుకు ఏమీ మిగలడం లేదు.

అందువల్ల ఈ పరిస్థితులలో రైతుకు తాను పండిస్తున్న పంటల ఉత్పాదకత పెరగాలి, ఉత్పత్తి పెరగాలి. కాబట్టి తప్పనిసరిగా స్వామినాధన్ కమిటీ సిఫార్సు చేసిన మేరకు రేట్లు ఇంకా పెరగాలి, ఆ విధంగా పెంచే విషయంలో మేము తప్పకుండా కృషి చేస్తాము. ఇది ఒక్క రోజులో అయిపోయేది కాదు. రైతాంగానికి సంబంధించి, గడచిన దశాబ్ద కాలంగా ఇబ్బందులలో వున్న రైతులను బయటకు తీసుకురావాలి. యూరప్‌లో కాని, అమెరికాలో కాని రైతులకు ఇచ్చే సబ్సిడీల కంటే మన రాష్ట్రంలో, మన దేశంలో ఇచ్చేవి ఎక్కువగా వున్నాయి. మన రాష్ట్రంలో ఇస్తున్న కరెంట్ సబ్సిడీతో కూడా కలిపి, ఇన్సూరెన్స్‌లో ఇన్‌పుట్ సబ్సిడీతో కలిపి మన రాష్ట్రంలో ఇస్తున్న సబ్సిడీలను భారత దేశంలో ఏ ఒక్క రాష్ట్రంలోని రైతాంగానికీ ఇవ్వడం లేదు.

అయినప్పటికీ ఇది చాలడం లేదు, వారికి మరింత సబ్సిడీలు ఇవ్వాలి, ఉత్పాదకత పెరగాలి, కనీస మద్దతు ధర కూడా పెరగాలి, ఆ విధంగా పెంచే విషయంలో మీరు అనుకుంటున్న, మీరు ఆలోచిస్తున్న ప్రతి విషయంలోనూ ఈ రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణంగా సహకరిస్తుందని, ఒక మంచి కార్యక్రమం చేసే విషయంలో, రైతాంగాన్ని ఆదుకునే విషయంలో మనమందరమూ కృషి చేయాలని సవినయంగా వారిని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

( తెలుగుదేశం సభ్యులు పోడియం వద్దకు వెళ్లారు. పోడియం వద్ద సభ్యులచే తీవ్ర అంతరాయం )

మిస్టర్ స్పీకర్ ః మినిస్టర్ గారు తీర్మానం ప్రవేశపెడుతున్నారు. తీర్మానం అయిన తరువాత దాని మీద అభ్యంతరాలుంటే మీరు మాట్లాడవచ్చు. అదీ పద్ధతి. ప్లీజ్ గో బాక్ టు యువర్ సీట్స్.

SRI N.RAGHUVEERA REDDY: Can I move the resolution Sir? Can I go ahead?

MR.SPEAKER: You can move the resolution. After that if any party has any amendment or suggestion or objection, it would be taken note of.

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డి ః అధ్యక్షా, తమరి అనుమతితో ప్రభుతం తరపున ఒక తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నాను. దానిని ఏకగ్రీవంగా ఆమోదించాలని గౌరవ సభ్యులందరినీ కోరుతున్నాను.

## ప్రభుత్వ తీర్మానము
## (వ్యవసాయ ఉత్పత్తులపై రైతుకు కనీస మద్దతు ధర పెంపుదల గురించి)

'' కేంద్ర ప్రభుత్వం వారు రైతుల జీవన స్థితిగతులు మెరుగు పరచడానికి తీసుకున్న అనేక చర్యలకు ప్రభుత్వం అభినందనలు తెలియజేస్తూ, ఈ సంవత్సరం వ్యవసాయ ఉత్పత్తులకు ప్రకటించిన మద్దతు ధర రైతు పండించటానికయ్యే ఖర్చులకు తగిన రీతిలో లేదని, గిట్టుబాటయ్యే విధంగా లేదని తెలియజేస్తోంది ఈ సభ.

ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఏక కంఠంతో కేంద్ర ప్రభుత్వాన్ని రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర పెంచడం ద్వారా రైతులు గౌరవప్రదమైన జీవనం గడపటానికి, స్వామినాధన్ గారి కమీషన్ సిఫార్సుల మేరకు పండించిన పంటకయ్యే ఖర్చులో 50 శాతం ఎక్కువగా ఇవ్వాల్సిందిగా ఈ శాసన సభ ఏకగ్రీవంగా తీర్మానించడమైనది. ''

సర్, ఈ తీర్మానంలో ఏ ఏ సందర్భాలలో ఎంతెంత రేట్లు వుండాలనేది కూడా చెప్పాలి. ఇది కూడా తీర్మానంలో ఒక భాగము.

వరి ధాన్యం సామాన్య రకం ప్రస్తుతం రు.745 వుంటే, దానిని రు.990 లకు పెంచాలని గ్రేడ్ 'ఎ' రు.775 వరి ధాన్యం వుంటే, దానిని రు.1088 లు చేయాలని, జొన్నలు రు.620 ప్రస్తుత కనీస మద్దతు ధర వుంటే, దానిని రు.1137 కు పెంచాలని, సజ్జలు రు.600 వుంటే, దానిని రు.1179 చేయాలని, మొక్క జొన్నలు రు.620 వుంటే, దానిని రు.925 లకు పెంచాలని, రాగులు ప్రస్తుతం రు.600 వుంటే, దానిని రు.1189 లకు పెంచాలని, కందులు ప్రస్తుతం రు.1590 వుంటే, దానిని రు.3051 కు పెంచాలని, పెసర రు.1740 వుంటే, దానిని రు.3048 కు పెంచాలని, మినుములు ప్రస్తుతం రు.1740 వుంటే దానిని రు.3027 లకు పెంచాలని, వేరుసెనగ ప్రస్తుతం రు.1550 వుంటే, దానిని రు.2720 లకు పెంచాలని, సోయా చిక్కుడు ప్రస్తుతం రు.1050 వుంటే, దానిని రు.1658 లకు పెంచాలని, పొద్దు తిరుగుడు ప్రస్తుతం రు.1510 వుంటే, దానిని రు.2725 లకు పెంచమని, నువ్వులు ప్రస్తుతం రు.1580 వుంటే, దానిని రు.2757 కు పెంచమని, ప్రత్తి లాంగ్ స్టేపుల్ రు.2030 లు వుంటే, దానిని రు.3508 చేయాలని, మధ్య రకం ప్రత్తి ప్రస్తుతం రు.1800 వుంటే, దానిని రు.3081 చేయాలని కోరుతున్నాము.

ఇవన్నీ కూడా ఖరీఫ్‌లో పండించేవి. రబీలో పండించే పంటలు – చెరకు క్వింటాల్‌కు రు. 81.18 వుంటే దానిని రు.129.84 లకు పెంచాలని, శనగలు ప్రస్తుతం రు.1440 వుంటే, దానిని రు.2258 లకు పెంచాలని, కుసుమలు ప్రస్తుతం రు.1565 వుంటే దానిని రు.1817 లకు పెంచాలని, కోరుతున్నాము. ప్రస్తుతం కనీస మద్దతు ధర అంబ్రెల్లా క్రింద వున్న వాటిని అన్నిటికీ కూడా స్వామినాథన్ కమిటీ రిపోర్టు ప్రకారం కనీస మద్దతు ధర పెంచవలసిందిగా కోరాలని అనుకుంటున్నాము.

ఉ.10 .00

అదే విధంగా, ప్రస్తుతం కనీస మద్ధతు ధర లేనటువంటి ఆముదం, మిరపకాయలు వాటిని కూడా కనీస మద్ధతు ధర పరిధిలో కేంద్ర ప్రభుత్వం తీసుకురావాలని ఈ శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానించాలని గౌరవసభ్యులను కోరుతున్నాను.

( అంతరాయం )

ఈ శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానించాలని గౌరవసభ్యులను కోరుతున్నాను.

( అంతరాయం )

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః అధ్యక్షా, రెండు విషయాలు తమ ద్వారా ప్రభుత్వానికి, ప్రజలకు తెలియచేయవలసిన అవసరం ఉంది. ముఖ్యమంత్రిగారు మేమంతా పెద్ద ఎత్తున ఇరిగేషన్ చేస్తున్నామని చెప్పి వెళ్లిపోయారు. ఇదే సభలో 17 రోజులు ఆందోళన చేశాము. ఎల్లంపల్లి ప్రాజెక్ట్ విషయంలో రోశయ్యగారిని కోరేదేమంటే, ఎందుకంటే, ముఖ్యమంత్రిగారు సభలో లేరు. ఒకసారి ఆ రిపోర్ట్ టేబుల్ మీద ఉంది. సిఏజి నివేదిక పేజి నెం.68,69 ఒకసారి పరిశీలించమనండి. రైతులకు ఏమయినా, ఇవ్వాలంటే మీనమేషాలు లెక్కిస్తున్నారు. ఇందులో కాంట్రాక్టర్‌కి అనుచిత లాభాలు చేరే విధంగా ఐబిఎం., అంచనాలకు రు.359 కోట్లు పెంచారు. అంచనాలు సమీక్షించగా 2007 ఫిబ్రవరికి ఈ సవరణ అంచనాలు కూడా రు.349.85 మేరకు పెంచారు. ఆ ఫలితంగా ఆ మేరకు కాంట్రాక్టర్‌కి అనుచిత లబ్ధి ఈ క్రింద వివరించిన విధంగా చేకూరుతుంది. ఈ సవరణ అంచనాలను సక్రమంగా తయారుచేసే టెండర్ ప్రీమియం 5 శాతం గరిష్ట పరిమితిని మించి ఉండేది కాబట్టి కాంట్రాక్టర్ ఈ పనికి అర్హత పొందేవారు కాదని చాలా స్పష్టంగా చెప్పారు. ఆ రోజు అసెంబ్లీలో మేముచెప్పాము. అవన్నీ కన్‌ఫార్మ్ చేశారు. ఇవే కాకుండా లోకాయుక్త రిపోర్ట్ ఇచ్చింది. రు.349 కోట్లు ఇదే విధంగా మొత్తం అవినీతికి పాల్పడ్డారని ఎస్టిమెట్ పెంచారని రిపోర్ట్ ఇచ్చారు. రోశయ్యగారిని తమ ద్వారా అడిగేదేమంటే, ఈ రోజు గోదావరి అథారిటిలో రు.707 కోట్లు పెంచారని సిఏజి చాలా స్పష్టంగా రిపోర్ట్ ఇచ్చింది. కనీసం ఈ రోజు రాష్ట్ర ప్రజలకు రు.1,000 మద్ధతు దర ఇవ్వాలంటే ముఖ్యమంత్రి, మేము అంతా జలయజ్ఞం చేస్తున్నాము, సాగునీరు తెచ్చామని చెప్పారు. ఈ రిపోర్ట్ చూస్తే ఇది జలయజ్ఞమా, ధన యజ్ఞమా? ఏమనేది ఎంత పరాకాష్ట ఉందో, ధన యజ్ఞం ఎంతనేది తెలుస్తుంది. వారేమీ పట్టించుకోరు. ఏమీ చేసే పరిస్థితిలో లేరు. ఈ రిపోర్ట్ చూసిన తరువాత రాష్ట్ర ప్రజానీకానికి ఏమి సమాధానం చెబుతారో చెప్పమనండి. ఈ విషయాన్ని, ఆర్థిక శాఖామంత్రి, ముఖ్యమంత్రిగారు ఆలోచించాలని కోరుతున్నాను.17 రోజులు ఆందోళన చేశాము. ఆ రోజు ఈ ముఖ్యమంత్రి అనుకుంటే కాంట్రాక్ట్ ఆపే పని. కాంట్రాక్ట్ నిలపలేదు. దానికి కారణం ముఖ్యమంత్రిగారు నేరుగా ఈ కాంట్రాక్టర్‌తో లాలూచిపడి దోపిడి చేశారు. ధన యజ్ఞం చేశారు. అందుకే ఇవన్నీ జరిగాయి.ఈ రోజు ఈ మంత్రిగారి వల్ల జరిగేది, ఒరిగేది ఏమీ లేదు. ఇంత జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వాన్ని పొగుడుతూ తీర్మానం చేశారు. ఆ రోజు గోధుమలకి రు.1,000 పెంచితే ఈ రోజు కేంద్ర

ప్రభుత్వాన్ని సమర్థించే విధంగా ముఖ్యమంత్రిగారు మాట్లాడుతున్నారు. వీరు పెట్టే తీర్మానంలో కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియచేస్తున్నారు. వీరికి చేతకాకపోతే గమ్మున ఉండవచ్చు, రాష్ట్ర ప్రజలకు అన్యాయం జరుగుతూ ఉంటే పోరాడలేరు. 42 మంది ఎం.పిలు., 8 మంది మంత్రులు కేంద్రంలో ఉండి, వారి పార్టీ ప్రభుత్వం కేంద్రంలో ఉంటే కనీసం బాధ పడకుండా, ఈ మద్దతు ధర ఇప్పించలేని వీరు ఏ విధంగా మాట్లాడతారు. నేను బాధతో చెబుతున్నాను. ముఖ్యమంత్రిగారు ఇంత పెద్ద ప్రధానమైన సమస్య ఉన్నప్పుడు ఇక్కడ చెప్పకుండా వెళ్లడం న్యాయమా? ఆయన చెప్పవలసినది చెప్పేసి వెళ్లిన పరిస్థితి వచ్చింది. ఇది న్యాయమాఅని అడుగుతున్నాను. రాత్రంతా ధర్నాలో ఉన్నాము. అంతా ఇక్కడ కూర్చున్నాము. రాష్ట్ర రైతాంగం ఆందోళనలో ఉన్నారు. ఒక ప్రక్క అన్ని రాజకీయ పార్టీలకు సంబంధించిన రాష్ట్ర రైతు సంఘాలు నిరవధిక నిరాహార దీక్ష చేస్తున్నారు. రేపు బంద్‌కు పిలుపునిచ్చారు. ఇంత పెద్ద ఎత్తున ఆందోళన చేస్తుంటే, ముఖ్యమంత్రిగారు ఒక్క మాట కూడా దీని గురించి చెప్పకుండా వెళ్లిపోయారు. ఇది బాధ్యతారహితం అవునా, కాదా? వారికి చేత కాదు. కేంద్రాన్ని ఒప్పించలేరు. రాష్ట్ర ప్రజలకు వీరి వల్ల తీరని ద్రోహం జరుగుతోంది. అన్యాయం జరుగుతోంది. వారు సమర్థించేపరిస్థితికివస్తున్నారు. ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, గోధుమలకు మాత్రమే రాబోయే సంవత్సరానికి ఇస్తామన్నారు. నేను ఛాలెంజ్ చేస్తున్నాను. ఈ ముఖ్యమంత్రి కావాలనే జనవరి నుండి అమలు అవుతుందన్నారు. ఆ విధంగా అమలులో వస్తే, పదే పదే తప్పుడు సమాచారం ఇచ్చి, ఈ సభనుతప్పుదారి పట్టించే పరిస్థితికి తీసుకువస్తున్నారు. ఈ ముఖ్యమంత్రి ఆలోచించాలి. నేను ఛాలెంజ్ చేస్తున్నాను. వారి ప్రభుత్వం కేంద్రంలో ఉన్నప్పుడే గోధుమలకు రేటు పెరిగింది. వరికి రేటు తగ్గింది. ఇది నిరూపించకపోతే నేను శాశ్వతంగా రాజకీయాల నుండి విరమించుకుంటానని తెలియచేస్తున్నాను. ఆ విధంగా వారు చేసి ఈ రోజు మాత్రం నామోషి లేకుండా బాధ లేకుండా మాట్లాడే పరిస్థితి ఉంది. ఈ తీర్మానం వల్ల ఒరిగేది ఏమీ లేదు. మూడు తీర్మానాలు పాస్ చేశాము. స్వామినాథన్ కమిటి రిపోర్ట్ ఆమోదించాలని అమలుచేయాలని కోరుతున్నాను. అన్ని పంటలకు ఈ మద్దతు ధర రావాలి. పత్తికు రు.3,100, వేరుశనగకు రు.2,800, మొక్కజొన్నకురు.950, చెరకుకు రు.1,500, వరికి గోధుమలతో సమానంగా రు.1,000 ఇచ్చే వరకూ ఈ పోరాటం ఆగదు.

( గౌరవ ఉపసభాపతి అధ్యక్ష స్థానం వహించారు )

దయచేసి ఇప్పటికయినా ఈ ప్రభుత్వం ముందుకు రావాలని కోరుతున్నాను. ఇటువంటి తీర్మానం వల్ల ఒరిగేది ఏమీ లేదు. ఇటువంటివి మూడు తీర్మానాలు మనం చేశాము. ఎస్.సి, క్యాటగిరైజేషన్‌కి సంబంధించి ఇదే సభలో తీర్మానం పాస్ చేశాము. ఐఐటి కోసం మనందరం బాసరలో పెట్టాలని ఏకగ్రీవంగా తీర్మానం పాస్ చేశాము, ముఖ్యమంత్రిగారు వారి భూములకు విలువ పెంచుకోవడానికి హైదరాబాద్‌లో పెట్టుకునే పరిస్థితి వచ్చింది. ఆ విధంగా తీర్మానాలకు విలువ లేకుండా పోయింది. బీడీ కార్మికుల కోసం పుర్రెగుర్తు వద్దని బీడీ కట్టకు సంబంధించి ఈ సభలో తీర్మానం పాస్ చేయడం జరిగింది. అయితే దానికి విరుద్ధంగా మళ్లీ పెట్టేపరిస్థితి వచ్చింది. ఈ తీర్మానం వల్ల ఏ మాత్రమూ ఒరగదని మేము స్పష్టంగా తెలియచేస్తున్నాము. వారి బాధ్యత ఉంది. వారి ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో ఉంది. దయచేసి ఆలోచించాలని కోరుతున్నాను. ఎట్టి పరిస్థితుల్లో కూడా వరికి మద్దతుధర రు.1,000 ఇప్పించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. స్వామినాథన్ కమిటి రిపోర్ట్ అమలుచేయాలి. ఈ రోజు యుఎల్పిఏ.,లో ఢిల్లీలో మేము ఆందోళన చేస్తున్నాము. వారిని సహకరించమనండి. అందరూ కలిసిన పోరాడదాము. న్యాయం చేకూరుద్దాము. అనవసరంగా ప్రిస్టేజ్‌కి పోవద్దు. వారికి చేతకాకపోతే వారి 32 ఎంపిలను రాజీనామా చేయమనండి. మంత్రులను అక్కడి నుండి

తొలగమనండి. ఒత్తిడి తీసుకురండి. అప్పుడే న్యాయం చేకూరుతుందని మరొక్కసారి కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. రోశయ్యః ప్రధానమైన విషయం ధాన్యం ధర పెంచే విషయంలో జరుగుతోంది. చర్చ మధ్యలో ప్రతిపక్షనాయకులు మరికొన్ని అంశాలు తీసుకువచ్చారు. తీసుకురావద్దని నేను చెప్పను.

( శ్రీ ఇ. దయాకరరావు నుండి అభ్యంతరాలు )

దయాకరరావుగారికి తెలియకపోతే కూర్చోమనండి. వారికేమి తెలుసు? వరి మద్ధతు ధరలో సిఏజి., రిపోర్ట్ తీసుకువస్తే వారికి తెలుస్తుందా? చెప్పండి అధ్యక్షా.

( అంతరాయం )

**ఉ.10.10**

జనార్ధన్ రెడ్డి గారు మరి కొంతమంది స్నేహితులకు అన్ని మాటలూ వినపడవు. కొన్ని మాటలే వినపడతాయి. చంద్రబాబు గారు గౌరవప్రదంగా ఒక మాటన్నారు. కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదికలోని అంశాలను ప్రస్తావించారు. నేను దానికి సమాధానం చెప్పడానికి ప్రయత్నిస్తూవుంటే మీరు అడ్డుపడుతూ మాకు సమాధానం వద్దంటే నేను మెదలకుండా కూర్చుంటాను. కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్‌యొక్క లేటెస్ట్ నివేదికలోని కొన్ని అంశాలను వారు చదివి వినిపించారు. నేను వారిని, వారి మిత్రుల్ని రిక్వెస్ట్ చేస్తున్నాను. మీరు పరిపాలన చేసిన తొమ్మిది సంవత్సరాల తాలూకు కాలంలో కూడా ఇలాంటివి వచ్చాయి. వారి కాలంలో ఎంతో తీవ్రమైన రిమార్క్స్ కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదికలో చేశారు. అయితే అదే ఫైనల్ కాదు. దానికి రాష్ట్ర ప్రభుత్వ అధికారులు సమాధానం పంపాల్సిన అవసరముంటుంది. అది ఒక కంటున్యువస్ ప్రాసెస్. ఈ అంశాలను నోట్ చేసుకుని మనం తీసుకున్న చర్యలేమిటన్నది పరిశీలన చేసి వారిని శాటిస్ఫై చేయడానికి కావలసిన సమాచారాన్ని పంపించటం జరుగుతుంది. అది ఒకటి. ఇక రెండవది తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో పరిపాలన చేసినప్పుడు ఆ కాలంలో బియ్యం ప్రొక్యూర్‌మెంట్‌వుండేది. 2000 సంవత్సరం డిసెంబర్‌లో కేంద్ర మంత్రి మన బియ్యం కొనడానికి నిరాకరిస్తే చంద్రబాబు గారు వెళ్లి కేంద్రంతో మాట్లాడి శతవిధాలా ప్రయత్నం చేశారు. కేంద్ర మంత్రి గారు ఇక్కడికి వచ్చినప్పుడు నిజామాబాదు, కామారెడ్డి ప్రాంతాలు తిరిగొచ్చిన తరువాత చంద్రబాబు గారు వారితో కూర్చొని గంట సేపు ఏకాంతంగా మాట్లాడి రైతులకు న్యాయం చేయటానికి ప్రయత్నం చేశారు. వారు ఎంతో ప్రయత్నించారు నేను కాదనడం లేదు. కాని కేంద్ర మంత్రి గారు చెప్పిందేమిటంటే రాష్ట్రానికి ఇప్పుడు చేసిందే గొప్ప. బియ్యం కొనుగోలు చేయలేమని చెప్పి చేతులు దులుపుకున్నారు. ఇదుగో ఫోటోలు చూడండి....... సెంట్రల్ మినిస్టర్ గారు, చంద్రబాబు గారు.....( అంటూ ఆ ఫోటోల తాలూకు పేపర్ క్లిప్పింగ్స్ చూపించారు.) కనుక ప్రయత్నం చేయడం ప్రభుత్వ విధి. ఏమైనప్పటికీ ప్రయత్నం చేస్తాము. మీరు కూడా రండి కలుపుకెళతామని చెప్పాము. ఇంతకంటే ఇంకా ఏమి కావాలి?

(అంతరాయం )

శ్రీ ఎన్.రఘువీరా రెడ్డిః మేడమ్, ప్రతిపక్షనాయకులు మద్ధతు ధరలు పెంచాలని చెబుతున్నారు. స్వామినాథన్ కమీషన్ రిపోర్టు ప్రకారం మద్ధతు ధరలు పెంచుతామని గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు.

మేం కూడా కోరుతున్నాము. దీనిపై రిజల్యూషన్ చేయడానికి ప్రభుత్వం ముందుకొచ్చింది. దాని ప్రకారం కేంద్ర ప్రభుత్వం మీద రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తూనే గౌరవ ముఖ్యమంత్రి గారు చూడా చెప్పారు. మిమ్మల్నందర్నీ కలిపి డిల్లీకి తీసుకుపోవడానికి మాకు అభ్యంతరం లేదని. మరి మీ ఇబ్బందేమిటి? మీ బాధేమిటి? మేం చెప్పేది వినలేరా? వినే దమ్ము లేదా? వినడానికి చేత కాదా?

(అంతరాయం )

కనీస మద్ధతు ధర పెంచడం అటుంచి కనీస మద్ధతు ధర కూడా రావడం లేదు…….. ఇస్తున్న తక్కువ ధర కూడా అందడం లేదని ఆనాడు ప్రతిపక్షంలో వున్న గాదె వెంకటరెడ్డి గారు అప్పటి ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి చెబితే ఆయన నిస్సహాయత వ్యక్తం చేస్తూ రైతులకు కనీస మద్ధతు ధరను కూడా ఇప్పించలేదు.

(ఈ దశలో తెలుగుదేశం పార్టీ సభ్యులు వరికి మద్ధతు ధర ఇప్పించాలని నినాదాలు చేస్తూ పోడియం వద్దకు వెళ్లారు. )

మేడమ్ నేను మద్ధతు ధరల గురించి మాట్లాడుతుంటే ఈ విధంగా అంతరాయం కలిగించడం వాంఛనీయం కాదు. సభను మీరు ఆర్డర్లో పెట్టండి. నా ప్రసంగాన్నిపూర్తి చేయనివ్వండి…….

శ్రీ కె.రోశయ్య: మేడం, ఒక రిక్వెస్ట్…….. ఈ శాసన సభ అంటే మేమూ తెలుగుదేశం వాళ్లమే కాదు వున్నది….. మిగిలిన రాజకీయ పార్టీల వారు కూడా వున్నారు. వారి వాయిస్‌కూడా ఈ సభలో వినిపించేందుకు మీరు అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను.

డా.జి.విజయరామారావు: మేడం స్పీకర్ గారూ, మద్ధతు ధర అంశం గురించి రాష్ట్రవ్యాప్తంగా చాలా కాలం నుంచి ఒకపక్క ఆందోళన చేస్తున్నారు. శాసనసభలో కూడా ఈ అంశం అనేకరోజుల నుంచి చర్చకు వచ్చింది. మొదటి రోజు నుంచి చివరి రోజు వరకు ఈ అంశాన్ని చర్చిస్తున్నది. ఒక ప్రధానమైన అంశమేమంటే ఈ రోజున్న రాజకీయ పార్టీలు రైతులకు మేమే దగ్గర, మా పార్టీ రైతుల సంక్షేమం, శ్రేయస్సు కోరేపార్టీ అని అందరూ పోటీలు పడి రైతుల దగ్గరకు ఉరుకుతున్నారు. ఈ సందర్భంగా నేను మనవి చేసేదేమంటే సమయం చిక్కినప్పుడల్లా రైతుల గురించి, రైతు సమస్యల గురించి మాట్లాడుతున్న పార్టీల గురించి రైతులకు సమస్యలు వచ్చినప్పుడు ఎవరు ఏవిధంగా స్పందించారు, ఎవరు ఏమి చేశారన్నది రైతులకు కాని, ప్రజలకు కాని తెలియనిది కాదు. ప్రధానంగా స్వామినాథన్ కమీషన్ రిపోర్టులో రైతుల సమస్యలకు, వారి మద్ధతు ధరలకు సంబంధించి అనేక రెకమెండేషన్స్‌ను ఆయన నివేదించారు. గత ప్రభుత్వం తమ కాలంలో రైత సమస్యల పట్ల కాప్రహెన్సివ్‌గా ఆలోచించకపోవడం వల్లనే స్వామినాథన్ కమీషన్‌ను ఏర్పాటు చేశామని కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ అధికారంలో వున్న కాంగ్రెస్ పార్టీ చెబుతున్నది. స్వామినాథన్ కమీషన్ రిపోర్టులోని అనేక అంశాలను ఆమోదించడంలోనూ, ఎగ్జిక్యూట్ చేయడంలోనూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎందుకు చిత్తశుద్ధి ప్రదర్శించడం లేదు? ఆ కమిషన్ రిపోర్టులో వరికి మద్ధతు ధర పెంచాలని, ఎవరికైతే ఇరిగేషన్ ప్రాజెక్టుల క్రింద పటలు పండించే అవకాశం లేక మెట్ట ప్రాంతాల రైతాంగం ఎవరైతే బోరు బావులపైన, పంపుసెట్లపైన ఆధారపడి వ్యవసాయం చేస్తున్నారో అలాంటి రైతాంగం వ్యవసాయం పై ఎక్కువ పెట్టుబడి, ఎక్కువ శ్రమ

చేయాల్సివుంటుందని ఆ కమీషన్ తన రిపోర్టులో వెల్లడించిన తరువాత ఇటు రాష్ట్ర ప్రభుత్వం కాని, అటు కేంద్ర ప్రభుత్వం కాని ఆయన నివేదించినట్లు మెట్ట ప్రాంతాల రైతుల అధిక పెట్టుబడి, అధిక శ్రమను దృష్టిలో పెట్టుకొని, ఆ ప్రాంత రైతులు పంటలు పండించడానికి కరెంట్ మోటార్లపైన, గొట్టపు బావులపైన, డీసిల్ పంపుసెట్లపైన ఆధారపడి ఎక్కువ పెట్టుబడి, ఎక్కువ శ్రమ పడుతున్న విషయాన్ని గుర్తించి రైతులకు మనం మద్దతు ధర కావాలని అడుగుతున్న ఈ సందర్భంలో ఆ లిస్టులో ఎక్కడ కూడా తెలంగాణా రైతాంగాన్ని గుర్తింపులోకి తీసుకోకుండా ఓవరాల్‌గా, గంపగుత్తగా అటు కోస్తాంధ్ర, ఇటు రాయలసీమ రైతంగాన్ని మాత్రమే కొలబద్దగా, ప్రమాణంగా తీసుకొని లెక్క కట్టడం ఇది అత్యంత విచారకరమైన విషయం. మేము దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము. స్వామినాథన్ కమీషన్ తన నివేదికలో మెట్ట ప్రాంతాల రైతులను ఆదుకునేందుకు గాను ఆ ప్రాంత రైతులు పంటలు పండించడంలో వారు చేసే శ్రమ ఎక్కువగా వుంటుందని, వారు పెట్టే పెట్టుబడి కూడా ఎక్కువగా వుంటుందని, అది ఇతర ప్రాంతాల వారితో పోల్చినప్పుడు 20 నుంచి 30 శాతం వరకు వారికి మద్ధతు ధరలు ఎక్కువగా వుండాలని ఆ కమీషన్ తన నివేదికలో చాలా స్పష్టంగా చెప్పిన సందర్భంలో ప్రభుత్వం ఈ అంశాన్ని ఏ మాత్రం గమనంలోకి తీసుకోకపోవడం అత్యంత విచారకరమైన అంశం.

ఉ.10.20

తీర్మానంలో మొదటి పేరాలో కేంద్ర ప్రభుత్వం వారు రైతుల జీవన స్థితిగతులు మెరుగుపరచడానికి తీసుకొన్న అనేక చర్యలకు ప్రభుత్వం అభినందనలు తెలియచేసింది. అలా చేయడం వల్ల మేము చేసిన నిర్ణయాలు సక్రమంగా ఉన్నాయని, ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాకు అభినందనలు తెలిపిందని కేంద్ర ప్రభుత్వ అధికార యంత్రాంగం అనుకుంటుంది. మాకు అభినందనలు తీర్మానం ద్వారా పంపించారు కాబట్టి వారు ముందుకు వెళ్లే అవకాశం లేదు. వారికి ఇప్పుడు అభినందనలు తెలుపవలసిన అవసరం లేదు. ఆ పేరా నుండి వాక్యాన్ని తొలగించాలి. మెట్ట ప్రాంతంలో రైతాంగాన్ని పెట్టుబడిని దృష్టిలో పెట్టుకొని వ్యవసాయానికి అయ్యే ఖర్చును దృ ష్టిలో పెట్టుకొని ఈ ధరను నిర్ణయించిన స్వామినాథన్ కమీషన్ సిఫారసులు ఇన్‌టోటో నూటికి నూరుపాళ్లు అమలు చేయాలి. రైతాంగానికి 20 నుండి 30 శాతం అధికంగా ధరలు నిర్ణయం అయ్యే విధంగా తీర్మానాన్ని సవరించవలసిన అవసరం ఉందని టిఆర్ఎస్ పక్షాన తీర్మాన సవరణ చేయాలని కోరుతున్నాము.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడుః రఘువీరా రెడ్డిగారికి మీ ద్వారా తెలియచేస్తున్నాను. నిన్న 16.11.2007న పార్లమెంట్‌లో చంద్రశేఖర్ రెడ్డిగారు ఒక ప్రశ్న అడిగారు.

Whether minimum support price for paddy and wheat has been announced?
If so, whether the minimum support price for paddy is less than wheat?
If so, the reasons therefor?
Steps taken to increase the minimum support price for paddy?

ఇది ప్రశ్న . మంత్రిగారు యస్ సర్ అని minimum support price of paddy common was fixed at Rs.645/- per quintal and of paddy Grade 'A' was fixed at Rs.675/- per quintal. Subsequently, for paddy an incentive bonus of Rs.50/- per quintal has been announced by the Government on 9-10-2007 over and above the minimum support price. The minimum support price of wheat for 2007-2008 crop season was announced on 9-10-2007 while it was fixed at Rs.1,000/- per quintal. అంటే మీ ముఖ్యమంత్రిగారు దీనిని క్లారిఫై చేస్తే బాగుంటుంది. నిన్న 16న జవాబులో చాలా స్పష్టంగా 2007-8 గోదుమ కాని, వరి కాని ఫైనాన్షియల్ ఇయర్ అని చాలా స్పష్టంగా చెప్పారు. ఈ హౌస్‌లో ఇంత బరితెగించి కేంద్రాన్ని సమర్థించే పరిస్థితి వచ్చింది. ఇది

మంచిది కాదు. వాస్తవాలు తెలియకపోతే ముఖ్యమంత్రిగారు చెప్పాలి లేకపోతే మీరు చెప్పాలి. ఇంత దారుణంగా హౌస్‌ను మిస్‌లీడ్ చేయడం , ప్రజలను మభ్య పెట్టడం మంచిది కాదని తెలియచేస్తున్నాను.

శ్రీ నోముల నర్సింహయ్య(నక్రెకల్): ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పి వెళ్లిపోయారు. నిన్న హౌస్‌ను వాయిదా వేయమని చెప్పలేదు. ముఖ్యమంత్రిగారు ఇతర సభ్యులు వస్తే కనీస మద్దతు ధరకు సంబంధించి సమస్యల గురించి న్యాయం జరుగుతుందని చెప్పాము. తమరు ఛెయిర్‌లో లేరు. ప్యానెల్ స్పీకర్ వాయిదా వేశారు. మా సోదరుడు బిజెపి పార్టీ కిషన్ రెడ్డితో సహా నిన్న మంచిదినమని నోము నోచుకుంటారు. అందరికీ నోములుంటాయి. ఎవరూ నోముకోలేదనడం బాగాలేదు. నేను ఒక్కడినే నోములకు వెళ్లాననడం బావ్యం కాదు. ముఖ్యమంత్రిగారు అక్కడ ఇక్కడ కాకుండా చెప్పి వెళ్లారు. మంత్రిగారు తీర్మానంలో పూర్తి స్పష్టత వచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఫలానా చర్యలు తీసుకుంది, కేంద్ర ప్రభుత్వం ఫలానా చర్యలు తీసుకోవాలని అని అడిగితే బాగుంటుంది. మీరు చదివిన దానిలో చెబుతారని ఆశించాను. అభినందించాలని కూడా మాట చెప్పారు. మా ప్రాంతంలో ఇంట్లో ఏమిటి? బయట ఏమిటి? మా పోరగాళ్లు బజారులో గోడలు పట్టుకుని నడుస్తున్నారని అంటారు. ఎందుకు వచ్చావు ఇక్కడకు అంటే కోడి పిల్లలకు గింజలు లేక అడుక్కోవడానికి వచ్చాను అని పిట్టల దొర చెప్పినట్టు ఉంది. అభినందనలు తెలుపుతూ మా రైతులకు కష్టాలు అంటే ఎవరైనా ఇస్తారా? ఈ తీర్మానానికి సంబంధించి తీసుకోకపోవడం మంచిది. రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత కూడా. క్యాటగరికల్‌గా దీనిలో ఉంటే బాగుంటుందని నా అభిప్రాయం . రఘువీరారెడ్డిగారు ఉన్నారు. ఈ ప్రభుత్వం విద్యుత్ ఉచితంగా ఇచ్చాము కాబట్టి వ్యవసాయ ఉత్పత్తుల ఖర్చులు తగ్గాయని చెబుతున్నారు. అది ఎవరూ కాదనడం లేదు. ఒక్క కేజి పత్తి చెరకుల నుండి ఏరడానికి రు.3 నుండి రు.6లు ఖర్చు వస్తుంది. మీరు ఇచ్చేది రు.15 నుండి రు.18 లు ఇస్తారు. ఇంతకుముందులాగ రు.23లు కూడా ఇవ్వడం లేదు. పరిస్థితులు ఈ విధంగా ఉంటే పెద్దలు అభినందనలు తెలపడం ఎంత వరకు కరెక్ట్? బెంగాల్‌లో వామ పక్షాలు అధికారంలోకి రాకముందు మన దగ్గర నుండి వరి తీసుకునే వారు. ఇప్పుడు వాళ్లు మొదటి స్థానంలో ఉంటే మనం మూడవ స్థానంలో ఉన్నాము. వరికి సంబంధించి రు.150లు పర్క్వింటా రాష్ట్ర ప్రభుత్వం బేర్ చేస్తే ఒక రు.1000 కోట్లు ఖర్చు అవుతుంది. 70 శాతం ఆధారపడి ఉన్న రైతాంగానికి వెయ్యి కోట్లు పెద్ద లెక్కనా? పెద్ద చీరకు ఒక కండె లెక్కా? కేంద్రానికి వెళ్లి రిప్రజెంట్ చేద్దాము. కేరళలో వరికి మద్దతు ధర రు.150లు అదనంగా ఎక్కువ ఇస్తారు. హిమాచల్ ప్రదేశ్‌లో యాపిల్‌కు అదనంగా డబ్బులు ఇస్తున్నారు. మన దగ్గర రైతు రాజ్యం అని అంటారు. పేరు చెప్పి కాయలు అమ్ముకోవడం అంటే ఇదే. మిమ్ములను రైతాంగం క్షమించరు. వెయ్యి కోట్లు పెడితే వినియోగదారుడిపై , సామాన్యుడిపై భారం పడదు. రైతుకు వెసులుబాటు వస్తుంది. అనవసరమైన సిద్ధాంతాలు వల్లించవద్దు. మొక్కజొన్న, మిర్చి ఇతర వ్యవసాయ ఉత్పత్తులకు కనీస ధర రావడం లేదు. మంత్రిగారు స్వయంగా రైతు అని ఒప్పుకుంటాడు . ఇప్పటికీ ఆయన బావి దగ్గరకు వెళతాడు. మేము పండించే పంటకు పాలకవర్గాలకు కొమ్ముకాస్తున్న వ్యాపారులు ధరలు నిర్ణయిస్తారు. మేము కొనడానికి వాడే ధర నిర్ణయిస్తాడు. నేను మాత్రం వాడు అడిగిన రేటుకు అమ్మాలి. వాడిచ్చిన రేటుకు కొనాలి. దీని గురించి ఏ రోజు అయినా సభలో చర్చ పెట్టారా? మాది రైతు రాజ్యం, మేము చేస్తున్నాము, వాళ్లు చేయలేదు అంటే ఎలా? మార్కెట్ దోపిడీ విచ్చలవిడిగా కొనసాగుతుంది. రైతు రాజ్యం అని చెప్పడానికి మీకు అర్హత లేదు. క్వింటాల్‌కు రు.40 నుండి రు.50లు తోటలలో పెట్టుబడి రు.100 నుండి రు.200 టన్నుకు నిలువుదోపిడి చేస్తుంటే కళ్లు అప్పగించి చూస్తున్నారు. మధ్యదళారులకు రైతులను అప్పగించి , మేకతోలు కప్పుకున్న పులులుగా నిలబడ్డారు. అన్నీ సాదిస్తామని చెబుతున్నారు. నిలువు దోపిడీ చేస్తున్నారు. మీరిచ్చిన ఎకనామిక్ సర్వే స్టాటిస్టిక్స్ , నెట్ ఇరిగేషన్, నెట్

కల్టివేషన్ మీరు ఆశించినంత రాలేదు. మీకు అనుకూలంగా ఉన్న లెక్కలు చెబితే ఎలా? మీ గ్రామాన్ని యూనిట్‌గా తీసుకొని చెప్పండి. వర్షాలు పడితే పంటలు పండాయని, వర్షాలు పడకపోతే పంటలు పండలేదని చెప్పడానికి ప్రభుత్వం కావాలా? మా పిల్లవాడు చెబుతాడు.

ఉ 10.30

అందుకని శాస్త్రీయత అనేది లేదు మీ దగ్గర. శాస్త్రీయత అనేది ఆలోచించండి. శాస్త్రీయంగా రైతుకు సంబంధించి ఎలా ఆదుకోవాలనేది మొత్తం శాస్త్రజ్ఞులందరి దగ్గరా ఒకసారి అన్ని రకాలుగా వారి అభిప్రాయాలు తీసుకోండి. అన్ని వర్గాలకు సంబంధించినటువంటి రైతుల నుండి మీరు అభిప్రాయాలు తీసుకోవలసిన అవసరం వుంది. మేడం, మీరు చెబుతున్నారు. రైతు గురించి మాట్లాడే అర్హత ప్రతిపక్షానికి లేనే లేదని. వుంటే మీకెందుకు అధికారం ఇస్తారు? నువ్వు వచ్చినాక మూడున్నర సంవత్సరాలలో ఏమి బాగుచేశావు? ఫలానిది నేను అస్సలు చేయలేదని ప్రాజెక్టులు కట్టావు. ప్రాజెక్టులు కడితే రైతుకు ఏ మేరకు ఉపయోగపడతాయో రైతులు చెబుతారు. కానీ మద్దతు ధర అడుగుతున్నాము ఇక్కడ.. ఆరుగాలం కష్టం చేసి దోపిడీకి గురవుతున్నామంటే అర్థం చేసుకోలేని నిస్సహాయత అవుతుంది. అందుకని ఇది సరైంది కాదు. మంత్రులు,పెద్దలు చెప్పినట్లుగా మేము ఆల్ పార్టీ డెలిగేషన్‌ను తీసుకుపోతాము, అన్ని రకాలుగా రైతులను ఆదుకుంటామని చెప్పడం సరైంది కాదు. మీరు ఏ రకంగా చెప్పినా, ఏ రూపంగా చెప్పినా మీరు చేస్తున్నటువంటి పరిస్థితులలో వారు అంటున్నారు కాబట్టి మేము అనాలి అని చెప్పేసి అంటున్నారు తప్ప, రైతు మద్దతు ధర విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నికరంగా రైతును ఆదుకొంటామని వరికి రు. 1000 కోట్ల రూపాయలు ఇస్తానని, మిగిలిన ధాన్యానికి ఇన్ని కోట్లు ఇస్తానని, కన్‌సాలిడేటెడ్ ఫండ్ మార్కెట్టుకు ఇస్తానని చెప్పావు కదయ్యా రఘువీరారెడ్డి గారూ. మేడమ్ గారు తమరి ద్వారా మంత్రి గారిని కోరేదేమంటే " ఓడ దాటినదాకా ఓడ మల్లయ్య, ఓడ దాటిన తరువాత బోడి మల్లయ్య " అన్నట్లుగా ఎందుకు పెట్టలేదో చెప్పమని అడుగుతున్నాను. మార్కెట్టు దోపిడి నివారణకు ఎందుకు చర్యలు తీసుకోలేదో చెప్పమని అడుగుతున్నాను. అందుకని మీ తీర్మానాన్ని మేము వ్యతిరేకించడం లేదు గాని, ఈ తీర్మానానికి సంబంధించి ఏ రూపంలో చూసినా రాష్ట్ర ప్రభుత్వం తన బాధ్యతను వదులుకోవడానికి, వ్యవసాయం అనేది రాజ్యాంగంలో నిర్ణయించినట్లు పాలనా అంశాలలో చూపించినట్లు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత మొత్తం ఏదో కేంద్రం మీదకు తోసివేస్తే ఎదగనిస్తేనేమో మీకా, ఎదగకపోతేనేమో వాళ్లకా? రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వ్యవసాయం. రాష్ట్ర ప్రభుత్వం తన బాధ్యతను విస్మరించింది ఏదో పక్కకు నెట్టివేస్తే ఇది సరైంది కాదు మేడమ్. అందుకే చెబుతున్నాను మీరు బాధ్యతను మర్చిపోతున్నారు. కేంద్ర ప్రభుత్వానిది అంటున్నారు. మీరు బాధ్యతను వహించమని చెప్పి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఇంకొక విషయమేమంటే మీరు చెబితే అట్లైనా మా రఘువీరారెడ్డి గారికి అర్థం అవుతుందేమో. ఒక ఇద్దరు భర్తలు అడవికి కట్టెలు తేవడానికి వెళ్లారు. ఒకరోజు మొత్తం రాలేదిద్దరు. ఆడవాళ్లు ఏడుస్తున్నారు. వారిలో ఒకామె అయితే ఏడవడం లేదు. ఎందుకమ్మా నువ్వేడవడం లేదు అంటే "అక్క ఏడుస్తుందిగా, అక్క మొగుడు వస్తే నా మొగుడూ వస్తాడని" చెప్పిందంట. మీరు ఏడ్చే ఆమె మొగుడు వస్తే నా మొగుడు వస్తాడన్నట్లుగా అందరూ అంటున్నారుగా. మేడమ్ మద్దతు ధర కావాలంటున్నాము. అందరికంటే మేమే ముందర తెస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. రు. 990 అని చెప్పారు. రు. 10 తక్కువ వెయ్యి అని చెప్పారు. అందుకని ఈ పద్దతిలో కాకుండా మీ బాధ్యతను గుర్తెరగమని, ఖచ్చితంగా రైతును ఆదుకోకపోతే రైతు పాపం తగిలినవాడు ఎద్దు ఏడుపుతగిలినవాడు పాలకుడు ముందుకుపడలే, పరాయివాడు ముందుకుపడలే. అది జాగ్రత్తగా గమనిస్తే రైతును ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు నిర్దిష్టంగా చేపట్టాలని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : వాళ్లకంత అబ్జెక్షన్ లేకపోతే, నాకు అంత జ్ఞాపక శక్తి వుండదు. వారు మాట్లాడిన తరువాత మీరు ఒప్పుకుంటే, కామ్రేడ్ వెంకటరెడ్డి గారు ఒప్పుకొంటే నేను రిప్లై ఇస్తాను. మరలా మిగిలిన వాళ్లు కూడా అడిగితే బాగుంటుంది. మరలా దానికి రిప్లై ఇస్తాను.

మేడం డిప్యూటీ స్పీకర్ : వెంకట రెడ్డి గారు మాట్లాడిన తరువాత మళ్లీ మాట్లాడుదురు. మంత్రిగారు మాట్లాడిన తరువాత మాట్లాడతారా?

( అంతరాయం )

ఏమన్నా వినిపిస్తుందా మీరు మాట్లాడేది. మీరు మాట్లాడేది ఇక్కడ వినపడాలా, లేదా? అది మేము ఫాలో అవ్వాలా?

( అంతరాయం )

అది మీరు ఎందుకండీ చెప్పడం, నేను చెబుతాను కదా! మీరు అందరూ చెబితే ఎట్లా? నేను మీకు అవకాశం ఇస్తాను. మీరు మాట్లాడండి. వారిని పిలిచాను. మంత్రిగారు జవాబు చెప్పిన తరువాత మళ్లీ మాట్లాడుదురు, అది నేను నిర్ణయిస్తాను. మీరు నిజంగా మాట్లాడాలంటే సమయం ఇస్తాను, దయచేసి మీ పేర్లు పంపించండి.

శ్రీ చాడా వెంకటరెడ్డి(ఇందుర్తి) : మేడం, మీరిచ్చిన డైరెక్షన్‌లోనే సభ నిర్వహించబడాలి, సభ జరగాలి.

మేడం డెప్యూటీ స్పీకర్ : మీరు కాదండీ. మీకు, సభ్యులకు అవకాశం ఇచ్చాను. వారు మీకు ముందే పలుకుతున్నారా లేక ఏదో ఒకటి మాట్లాడాలని మాట్లాడుతున్నారా? నిజంగా మాట్లాడాలంటే నేను వారికి సమయం ఇస్తాను. నిజంగా మాట్లాడాలంటే మీ పేర్లు ఇవ్వండి, నేను మీకు సమయం ఇస్తాను.

( అంతరాయం )

ఏమిటో చెప్పండి. సుబ్బారాయుడు గారు ఏదో చెప్పబోతున్నారు, చెప్పండి, చెప్పి కూర్చోండి.

( అంతరాయం )

వెంకట రెడ్డి గారు చెప్పిన తరువాత మీరు చెబుదురు, కూర్చోండి. అందరూ లేచి చెప్పాలంటే ఎట్లా? సబ్జెక్ట్ మీద మాట్లాడండి.

(అంతరాయం)

శ్రీ చాడా వెంకటరెడ్డి : మేడమ్ ఈ రోజున వ్యవసాయ శాఖా మంత్రిగారు మద్దతు ధరకు సంబంధించిన తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. వరికి ఇతర పంటలకు సంబంధించి ధరలు అలాగే గత 8, 9 రోజులుగా మధ్యలో అనేక అంశాలు చర్చకు వచ్చి వాయిదాపడ్డా, మొత్తం మీద ఈ సెషన్ అంతా కూడా ఈ మద్దతుధరల చుట్టూ తిరిగి ఈ రోజు ముగింపులో చర్చ జరుగుతున్న అంశం మనకు తెలుసు. ముఖ్యమంత్రిగారు కూడా ఈ రోజున కొన్ని అంశాలపైన వివరణ ఇచ్చి వారు వెళ్లిపోయారు. ఏదైనా కూడా మేడమ్, రాష్ట్రంలో వున్న రైతాంగం అంతా కూడా మాకేదో వరిపంటకు మద్దతుధర వస్తుందని అంటే కనీసం

క్వింటాలుకు రు. 1000 వస్తుందనే ఆశతో ఎదురు చూస్తున్నారు. ఈ రోజు మొత్తం రైతు సంఘాలన్నీ కూడా ఆందోళనలో వున్నాయి. రైతులందరూ ఆందోళనలో వున్నారు. రిలే నిరాహారదీక్షలు చేశారు. మొన్నటినుండి అంటే 18 వ తారీకు నుండి ఇవాల్టివరకూ అంటే 3 రోజులుగా నిరవధిక దీక్షలో అన్ని అఖిలపక్షాల రైతు సంఘాల నాయకులంతా కూడా 3 రోజులుగా ఆహారాన్ని మానివేసి నిరవధిక దీక్షలో కూర్చున్నారు. ఇలాంటి దశలో మనం శాసనసభలో ఈ రోజు ముగింపు దశలో వున్నాము. అయితే ఈ రోజున తీర్మానానికి సంబంధించి ఒక అంశం మాకున్న అభిప్రాయం ఏమంటే కేంద్ర ప్రభుత్వం వారు రైతుల జీవన పరిస్థితులను మెరుగుపరచడానికి తీసుకున్న అనేక చర్యలకు ప్రభుత్వం అభినందనలు తెలియజేస్తుందని చెప్పారు. అభినందనలు తెలియజేస్తుందంటే బాగావుందనే పద్ధతిలో తీర్మానం వస్తుంది. కొన్ని చర్యలు తీసుకున్నప్పటికి అవి అంతంత మాత్రంగానే వున్నాయనే పద్ధతిలో వుంటే మంచిది, ఆ రకంగా వుండకూడదు. తరువాత తీర్మానంలో కూడా వరి పంటకు రు. 1000 మద్దతు ధర వుండాలనే కాన్సెప్ట్ వుండాలి. అలాగే మిగతా పంటలకు ఏదైతే ఎమ్.ఎస్.స్వామినాథన్ ఇచ్చిన సిఫార్సులకు రాష్ట్ర ప్రభుత్వం రికమెండేషన్లు పంపించింది. ముఖ్యమంత్రిగారు పంపించారు. అవి కూడా పొందుపరిచివుంటే బాగుంటుదని నా అభిప్రాయం. అలాగే ఈ రోజున రాష్ట్ర ప్రభుత్వం వాళ్లు, యూపిఏ ప్రభుత్వం అంటే బయటనుండి వామపక్షాల మద్దతు ఇస్తున్న ప్రభుత్వం. ఏదో మొత్తం మీద రైతులకంతా మేలు చేస్తున్నామని చెప్పుకున్నా, కామన్ మినిమమ్ ప్రోగ్రాం అనుసరించి పనిచేస్తుంది. ఎమ్.ఎస్.స్వామినాథన్ కమిషన్ కూడా వేయబడటం అంటే వామపక్షాల ఒత్తిడి మేరకు వేశారనేది కూడా చెప్పకతప్పదు. ఈ రోజు కూడా రైతాంగానికి సంబంధించి చూస్తే నిజంగా ఈ రోజు ఇంత మంచి చర్యలు తీసుకున్నారు. ఉచిత విద్యుత్తు ఇవన్నీ ఇచ్చిన తరువాత కూడా ఎందుకు రైతులు ఆత్మహత్యలు సాగుతున్నాయి ? బాగా చర్యలు తీసుకున్నామని మంత్రులు చెప్పారు, ముఖ్యమంత్రిగారూ చెప్పారు. తీసుకోవడంలేదని మేము చెప్పడం లేదు. తీసుకున్నా కూడా ఇంకా ఆత్మహత్యల పరంపర సాగుతుంది. దీనికి ఎవరు బాధ్యులు? అంటే గత ప్రభుత్వం బాధ్యతా? ఈ ప్రభుత్వం బాధ్యత లేదా? లేకుంటే ఎవరు బాధ్యులు? అంటే ఈ రోజున మీరు, మేము అనేటువంటి తేడా లేకుండా వ్యవసాయ ఖర్చులు విపరీతంగా పెరిగిపోయాయి. నేను మొదలే చెప్పాను. 1990 నుండి నూతన ఆర్థిక విధానాలు వచ్చిన తరువాత, ప్రపంచీకరణ వచ్చిన తరువాత, సరళీకరణ తరువాత, సబ్సిడీలు తగ్గిన తరువాత, మంత్రిగారు చెప్పారు మేము జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వచ్చిన తరువాత వ్యవసాయంలో లేబరు చార్జీలు పెరిగి రైతుకు అవి కూడా ఒక ఖర్చులా మారి పెట్టుబడి కింద ఎక్కువగా ఖర్చు అవుతున్నటువంటి విషయం చెప్పారు.

ఉ.10.40

వ్యవసాయ ఖర్చులు విపరీతంగా పెరిగి పోతున్నాయి. 1990 నుంచి నూతన విధానాలు, ప్రపంచీకరణ, సరళీకరణ, సబ్సిడీలు తగ్గిన తరువాత మంత్రిగారు చెప్పినట్లుగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వచ్చిన తరువాత కూడా లేబరు చార్జీలు పెరిగిన రైతుకు పెట్టుబడి ఖర్చు ఎక్కువ అవుతున్నది. అనేక విషయాల వల్ల పెట్టుబడులు, ఖర్చులు పెరిగి పోయాయి. కర్ణుడి చావుకు అనేక కారణాలు అన్నట్లు, పెట్టుబడిదారీ వ్యవస్థలో రైతుల ఆత్మహత్యలకు అనేక కారణాలు ఉన్నాయి. అమ్మబోతే అడవి కొనబోతే కొరివి అన్నట్లు గా ఈనాడు ధరలు ఉన్నాయి. కమిటీల్లో కూడా రైతు సంఘాలకు భాగస్వామ్యం లేకపోవడం, రైతుల గురించి మాట్లాడే వారు లేకపోవడం విచారకరం. తెలుగుదేశం ప్రభుత్వ కాలం నుంచి గోధుమ, వరి ధరల్లో తేడాలు ఉన్నాయి, కానీ ఇప్పుడు ఇంకా పెరుగుతున్నాయి అంటున్నారు. కానీ ఈనాడు తెలుగుదేశం,

కాంగ్రెసు పార్టీలే కాక, మిగతా పార్టీలు కూడా ఈ ఆంధ్రదేశంలో ఉన్నాయి. మిగతా పార్టీల వారిని కూడా అంగీకరించే ప్రజలు ఉన్నారు.

రైతులే ముఖ్యం కానీ, అధికారం ముఖ్యం కాదని చంద్రబాబు నాయుడు గారు మంచి మాట అన్నారు. చంద్రబాబునాయుడు గారు గానీ, ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఉన్న డాక్టర్ వై.యస్.రాజశేఖర్ రెడ్డి గారు కానీ అదే ఆలోచనతో అధికారంలో ఉన్ననాడు, ప్రధాన ప్రతిపక్షంలో ఉన్ననాడు కూడా అదే కాన్సెప్టుతో ఉంటే మంచిదని ఈ సందర్భంగా నేను తెలియచేస్తున్నాను. అధికారంలో ఉన్ననాడు ఒక మాట, అధికారంలో లేనప్పుడు ఒక మాట చెబుతుంటే దాన్ని ప్రజలు క్షమించరు. ముఖ్యమంత్రిగారు అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్లి వరికి మద్దతు ధర గురించి మాట్లాడతామని చెప్పారు, కానీ ఊరికే మాట్లాతామంటే సరిపోదు. సంగీతానికి చింత కాయలు రాలే పరిస్థితి లేదు. ఉత్తరాది రాష్ట్రాలు గోధుమల ఉత్పత్తి తగ్గినందున విదేశాల నుంచి 1600 క్వింటాళ్లు దిగుమతి చేసుకుంటామన్నారు. బియ్యాన్ని కూడా దిగుమతి చేసుకునే పరిస్థితి ఉంది. అందువల్ల దీనికి సంబంధించి కూడా ప్రాముఖ్యత ఉన్నది. దీన్ని కూడా ఎన్‌లైటెన్ చేయవలసిన అవసరం ఉంది.

అఖిలపక్షం నుంచి కేంద్రప్రభుత్వం మీద ఎక్కువ ఒత్తిడి తీసుకొని వచ్చి ఆందోళన చేయడానికి కాంగ్రెసు ప్రభుత్వం, కాంగ్రెసు పార్టీ సిద్ధంగా ఉన్నారా? అని మీ ద్వారా అడుగుతున్నాను. ముఖ్యమంత్రిగారు, "గతంలో కేంద్రప్రభుత్వంతో మాట్లాడాను కానీ ఫలితం లేకపోయింది కానీ ఈనాడు మేము అఖిల పక్షాన్ని తీసుకువెళ్లి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడటానికి మాకు అభ్యంతరం లేదు" అన్నారు. కానీ ఈనాడు అన్నీ పార్టీలు కలిసి సంయుక్తంగా, రైతులను ఆదుకొందాం. రైతుల ఆత్మహత్యలు చేసుకొనే పరిస్థితి ఎందుకు వచ్చింది అని అందరూ ఆత్మపరిశీలన చేసుకొని రైతుల క్షేమాన్ని కోరడానికి, రైతుల పక్షాన నిలబడటానికి, రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం నుంచి చొరవ కావాలి.

రైతులకు ఉచిత విద్యుత్తు , సబ్సిడీలు ఇస్తామని ప్రభుత్వం చెబుతున్నది కానీ ఈ ప్రభుత్వం పాత్ర ఏమిటి? కేంద్రప్రభుత్వం క్వింటాలుకు కేవలం రు.50 బోనసు ప్రకటించింది కానీ మద్దతు ధర పెంచలేదు. బోనసు మధ్యలో వ్యాపార వర్గాలకు పోతుంది, రైసు మిల్లర్లకు పోతుంది, అసలు రైతుకు రానే రాదని చాలా మంది రైతులు, రైతు సంఘాల నాయకులు చెబుతున్నారు. కాబట్టి రైతులంతా మద్దతు ధర కావాలని కోరుతున్నారు. కాబట్టి నేను రైతులకు మద్దతు ధర ఎంత ప్రకటిస్తారని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. రైతుల ప్రభుత్వం అని చెప్పుకొంటున్నారు కాబట్టి దీనికి సంబంధించి రు.1000 కోట్లు గానీ, రు.1500 కోట్లు గానీ కేటాయించడానికి సిద్ధంగా ఉన్నారా అని నేను మీ ద్వారా అడుగుతున్నాను. ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ లభించవలసిన అవసరం ఉంది. మూడు రోజులుగా నిరవధిక దీక్షలో ఉన్న వారి ఆరోగ్యం క్షీణిస్తున్నది కాబట్టి ఆ విషయాన్ని ఈ శాసనసభ సీరియస్ గా తీసుకోవాలని కోరుతున్నాను. రైతాంగం ఎదురు చూస్తోంది, తెలుగుదేశం పార్టీ సభ్యులు నిన్న శాసనసభలోనే పడుకొన్న విషయం, మేమందరం ఆందోళన చేపడుతున్న విషయాన్ని ప్రభుత్వం సీరియస్ గా తీసుకొని, అన్నీ పార్టీల వారు కలిసి పంతాలు, పట్టింపులకు పోకుండా రైతులను ఆదుకోవాలని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియచేస్తూ ముగిస్తున్నాను.

جناب سید احمد پاشاہ قادری: محترمہ ڈپٹی اسپیکر صاحبہ! جس مسئلہ پر مسلسل کئی دن سے بحث ہو رہی ہے، ہمارے فلور لیڈر اکبر الدین اویسی صاحب نے اس طویل بحث میں حصہ لے کر اپنے خیالات کا اظہار کیا۔ حقیقت تو یہ ہے کہ آج کسان بےحد پریشان ہیں۔ حکومت کو چاہئے کہ ان کے لئے ہر قسم کی مدد کرے۔ ممکنہ طور پر جتنا ہو سکے، ان کی مدد کرے، اور ان کو سہولت فراہم کرنے کے تعلق سے کوئی اقدام کرنا حکومت کے لئے لازم ہے کیونکہ ان کی پریشانی اس حد تک پہنچ چکی ہے کہ وہ ہر اعتبار سے معاشی طور پر دن بہ دن پریشانیوں کا شکار ہو رہے ہیں۔ اس مسئلہ پر حکومت کو چاہئے کہ وہ وسیع پیانے پر کسانوں کی امداد کے تعلق سے غور کرے اور کوئی فیصلہ کرے، اور اس کے ساتھ ساتھ جو قرارداد پیش کی گئی ہے، ایم آئی ایم کی طرف سے میں اس قرارداد کی تائید کرتا ہوں۔

శ్రీ జి.కిషన్‌రెడ్డి (హిమాయత్‌నగర్) : అధ్యక్షా, ఈరోజు ముఖ్యమంత్రి గారు, వ్యవసాయ శాఖా మంత్రిగారు ఇచ్చిన ఉపన్యాసాలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు ప్రతిబింబంగా లేవు. ఇక్కడ ఉన్న తీర్మానం చాలా ఘోరంగా ఉంది. ఈ తీర్మానం ఎందుకోసం పెట్టారు? ఎవరి కోసం పెట్టారు? ఈ తీర్మానంలో ఏముంది? అనే విషయాలను ముఖ్యమంత్రి గారు గానీ, వ్యవసాయశాఖా మంత్రి గారు గానీ చెప్పాలి. ఈ తీర్మానంలో కేంద్ర ప్రభుత్వానికి అభినందనలు తెలియచేస్తున్నారు. కావున ఆంధ్రప్రదేశ్ రైతులను అవమానిస్తున్నారా? కేంద్రప్రభుత్వాన్ని అభినందిస్తున్నారా అనే విషయం రాజశేఖర్ రెడ్డి గారు చెప్పాలి.

ముఖ్యమంత్రిగారు సెప్టెంబరు, 18 వ తేదీన కేంద్రప్రభుత్వానికి ఒక లేఖ వ్రాసారు. ఆ లేఖ చదివినట్లైతే కేంద్రప్రభుత్వం వరి రైతుకు గిట్టుబాటు ధర ఇవ్వకుండా వివక్ష చూపుతున్నది, వరి రైతులకు కేంద్రప్రభుత్వం అన్యాయం చేస్తున్నది అని ఒక వైపు ప్రధానమంత్రి కి ఉత్తరం రాస్తూ, మరొక వైపు ఈరోజు తీర్మానంలో మాత్రం అభినందనలు తెలియచేసారు. ఇది పరస్పర విరుద్ధంగా ఉంది. ఆ తీర్మానాన్ని నేను చదువుతున్నాను. "గౌరవనీయ ప్రధాన మంత్రి గారికి, కేంద్రప్రభుత్వం 2007-08 రబీ సీజను నుంచి గోధుమలకు కనీస మద్దతు ధర క్వింటాలుకు రు.850 నుంచి రు.1000 కి పెంచాలని నిశ్చయించడం చాలా సంతోషం. దేశంలో గడచిన 7, 8 సంవత్సరాలలో వరి, గోధుమ ఉత్పత్తుల్లో చెప్పుకోదగిన వృద్ధి లేని కారణంగా, వరి, గోధుమలకు సంబంధించి ఆహారధాన్యాల ఉత్పత్తి చాలా తగ్గిపోతున్నది. ఉత్పత్తిలో కొద్దిపాటి హెచ్చు, తగ్గులు మినహా గత 8 సంవత్సరాలలో ఉత్పత్తిలో నిజమైన పెరుగుదల లేదని స్పష్టమవుతున్నది. ప్రపంచ వ్యాప్తంగా కూడా ఆహారధాన్యాల ఉత్పత్తిలో స్థబ్దత చోటుచేసుకున్నది. ఇంతవరకు చిరుధాన్యాల ఉత్పత్తికి వినియోగిస్తున్న క్షేత్రాలను కూడా భవిష్యత్తులో వ్యవసాయ పంటల సాగుకు మళ్లించే అవకాశం కనిపిస్తున్నది. ఈ విధంగా వ్యవసాయ పంటల విస్తరణ ద్వారా ఎథనాల్, బయోఫీల్స్ లాంటి వాటిని అధికంగా ఉత్పత్తి చేయడానికి అవకాశం ఉంది. అత్యంత ప్రాముఖ్యత గలిగిన ఈ అంశాన్ని గుర్తించి కేంద్రప్రభుత్వం గోధుమ మద్దతు ధరను క్వింటాలుకు వెయ్యి రూపాయలకు పెంచడం నాకు చాలా సంతోషం కల్గిస్తున్నది. అయితే వరి సాగుకు అయ్యే ఖర్చు గోధుమ సాగుకు అయ్యే ఖర్చు కన్నా చాలా ఎక్కువ అనే విషయం అందరికీ తెలిసినదే, అయితే వరికి మద్దతు ధరను క్వింటాలుకు అతి తక్కువగా రు.725 కే నిర్ణయించడం ఎలా జరిగిందో అర్థం కావడం లేదు. వరి సేద్యానికి నీరు ఎక్కువగా కావాలి. నాట్లు తీయడానికి, కలుపు తీయడానికి కూలీ చెల్లించాలి. క్రిమి సంహారకాలను, ఎరువులను ఎక్కువగా ఉపయోగించాలి. గోధుమ ఇంత ఖర్చు భారంగా ఉండదు. గత 15 సంవత్సరాలుగా ఇలా అన్యాయం జరుగుతున్నదని సెప్టెంబరు, 18, 2007 నాడు వ్రాసిన లేఖలో నేను మీ దృష్టికి తీసుకు వచ్చాను. వరికి కూడా గోధుమతో సమానంగా మద్దతు ధరను నిర్ణయిస్తారని,

మీరు తప్పక న్యాయం చేకూర్చగలరని ఆ లేఖలో అర్థించాను. అయితే అలా జరుగక పోవడం మాకు చాలా ఆందోళన కల్గించింది. ఈ విషయంలో ఆంధ్రప్రదేశ్‌లోనూ, ఇతర రాష్ట్రాలలోనూ ఉన్న వరి పండించే రైతులంతా చాలా ఆందోళన చెందుతున్నారు. వారి ఆందోళన లోనూ న్యాయం ఉంది, వారంతా మీ పైనే ఆశలు పెట్టుకున్నారు. దేశంలో అత్యధిక జనాభా ప్రధాన ఆహారం బియ్యమేనని మీకు తెలిసిందే. వరి పంట ప్రాధాన్యత మీకు తెలిసిందే. దేశం మొత్తం మీద 95 మిలియన్ టన్నుల బియ్యాన్ని వినియోగిస్తారు. గోధుమ వినియోగం 75 మిలియన్ టన్నులు మాత్రమే. ఇంతకు ముందు పేర్కొన్నట్లుగా అంతర్జాతీయంగా లభించే వాణిజ్యయోగ్యమైన బియ్యం 10 మిలియన్ టన్నులు కూడా లేదు. ఇది ఇంకా తగ్గిపోయే అవకాశం ఉంది. ఎందుకంటే వరి సాగు నుంచి చాలా మంది రైతులు ఎథనాల్, బయోఫీల్డ్సు, ఉత్పత్తికి తోడ్పడే మొక్కజొన్న, చెరకు, ఆవాలు, సీడ్ లాంటి వాటి వైపుకు దృష్టి మళ్లిస్తున్నారు. ఇది చాలా తీవ్రమైన సమస్య. ఈ నేపథ్యంలో దయచేసి ఖరీఫ్ సీజనుకు వరి మద్దతు ధరను రు.1000 కి పెంచాల్సిందిగా నేను డిమాండు చేస్తున్నాను'' అని ముఖ్యమంత్రిగారు వ్రాసారు.

ఉ. 10.50

ఈ నేపథ్యంలో ఖరీఫ్ సీజన్‌లో వరి అనే పదం లేకుండా వరికి క్వింటాలుకు మద్దతు ధర రూ.1000 కు పెంచాలని demand చేస్తున్నామని ముఖ్యమంత్రి గారు letter వ్రాసినారు. ఈ రోజేమో చాలా బాగుందని అభినందనలు వ్రాశారు. ఈ తీర్మానం ఏమిటండి? వరి అనే పేరు తప్ప అన్నీ వున్నాయి దీనిలో. ఈ నెల 5 వ తేది నుండి ఈ రోజు వరకు చర్చ జరుగుతోంది. చాలా జాగ్రత్తగా వరి అనే పదం రాకుండా గౌ. డా. రాజశేఖర్ రెడ్డి గారి తీర్మానం వుంటే దాన్ని మంత్రి రఘువీరా రెడ్డి గారు ప్రవేశపెట్టారు. వరి అనే పదం లేకుండా మీ ప్రభుత్వం ఈ అసెంబ్లీ లో వరికి ఉరి వేస్తున్నారు. వరి రైతుకు ఉరి వేస్తున్నారు ఈ తీర్మానం ద్వారా. ఎందుకండి అంత భయం వరి అనే పదం లేకుండా? వరికి క్వింటాలుకు మద్దతు ధర రూ.1000 లుగా ఉండాలని ఉత్తరాలు వ్రాసారు. వరికి మద్దతు ధర రూ.1000 లు మాత్రం లేకుండా ఎంత జాగ్రత్త పడ్డారు? చాలా మంది రైతులను, ఆంధ్రప్రదేశ్ రైతులను అవమానం చేసే విధంగా ఈ రోజు వ్యవసాయశాఖ మంత్రి గారు ఇక్కడ తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ గిట్టుబాటు ధర విషయంలో రైతులందరు అనేక రోజులుగా ఆందోళన చేస్తున్నారు. రేపు రాష్ట్ర వ్యాప్తంగా బంద్ నిర్వహిస్తున్నారు. కాబట్టి ఈ వరి రైతుకు ప్రభుత్వం ఏమి చేస్తుందో నని , ఈ రోజైనా సానుకూలమైన స్పందన ఉంటుందని ఎదురు చూశాం. కాని మొండి ప్రభుత్వం, రైతు వ్యతిరేక ప్రభుత్వం గత కొన్ని రోజులుగా ముఖ్యమంత్రి గారు, వ్యవసాయశాఖ మంత్రి గారు వరి అంటేనే ఒంటి కాలు మీద లేస్తున్నారు. వరి వృథా, వరి వేసుకోవద్దు అని మంత్రి చెప్పేదానికి ప్రతిబింబంగా ఈ తీర్మానం ఉంది. వ్యవసాయశాఖ మంత్రి గారేమో వరి వేస్తే తల్లి రొమ్ము నుండి రక్తం త్రాగినట్లే అవుతుందని అంటున్నారు. ముఖ్యమంత్రి గారేమో వరికి గిట్టుబాటు ధర రాదంటారు. వరికి గిట్టుబాటు ధర విషయంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి కనుక ఉంటే ఈ తీర్మానాన్ని ఉపసంహరించుకొని, రైతు సమస్యలను ప్రతిబింబించే విధంగా క్రొత్త తీర్మానాన్ని ప్రవేశపెడతారా లేదా అని ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. రైతుల ఆవేదనను, రైతుల నిరసనను కేంద్రప్రభుత్వానికి తెలియజేసే విధంగా అందరికి ఆమోదయోగ్యమైన తీర్మానాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తున్నాను. అసలు ఈ తీర్మానం వరి రైతుకు సంబంధించినది కాదు. ఈ సందర్భంగా కోరేదేమిటంటే 13 పంటలకు సంబంధించినటువంటిదిగా ప్రభుత్వం చెప్పింది. ఈ తీర్మానానికి సంబంధించి మెదక్ జిల్లా జహీరాబాద్ కు చెందిన రైతులు జహీరాబాద్ నుండి ఢిల్లీకి పాదయాత్ర చేశారు. అక్కడ ప్రధానమంత్రిని కలసి గిట్టుబాటు ధర గురించి వివరించి వచ్చారు. దురదృష్టమేమిటంటే ఆ జహీరాబాద్ రైతులకు న్యాయం జరగలేదు. ఇప్పుడు వారు జహీరాబాద్‌లో 16 వ తేది నుండి ఆమరణ నిరాహారదీక్ష

చేస్తున్నారు. కాబట్టి ప్రభుత్వం ఆలోచించాలి. మాది రైతు సంక్షేమ రాజ్యమంటారు, ఇందిరమ్మ రాజ్యమంటారు, ఇంటింటా సౌభాగ్యం ఉందంటారు. కరువు లేదంటున్నారు. మీ ప్రభుత్వం వచ్చిన తరువాత వర్షాలు పుష్కలంగా వున్నాయి కాని అంగడిలో అన్ని ఉన్నాయి కాని , అల్లుడి నోట్లో శని అన్నట్లు రైతుల నోట్లో మట్టి కొడుతున్నారు. మాటకు ముందు వర్షం వచ్చిందంటారు. చాలా మంచిది. కర్నాటక, మహారాష్ట్ర, తమిళనాడు, ఢిల్లీలలో కూడా వర్షాలు వచ్చాయి. రాజశేఖర్ రెడ్డి గారి effect అక్కడ కూడా ఉందా? అక్కడ వర్షాలు ఎందుకు వచ్చాయో నాకు అర్థం కావడం లేదు. దేవుడు పాలనలో అందరు సౌభాగ్యంగా వున్నట్లు రాజశేఖర రెడ్డి గారి పాలనలో వర్షాలు వస్తున్నాయి కాని రైతులకు గిట్టుబాటు ధర రావడం లేదు. ఏదో తూ, తూ, మంత్రంగా ఢిల్లీ తీసుకువెళ్ళి ప్రధానమంత్రిని కలిస్తే కాలేదు. గుజరాత్ ముఖ్యమంత్రి గారు ఆ రాష్ట్ర రైతుల కోసం ఢిల్లీలో ధర్నా చేసిన విధంగా రాష్ట్ర రైతుల శ్రేయస్సు కోసం, న్యాయం చేయడం కోసం రాజశేఖర్ రెడ్డి గారు కూడా వారి నాయకత్వంలో పార్టీల కతీతంగా ఢిల్లీ లో ధర్నా చేయడం కోసం మేము సిద్ధంగా వున్నామని స్పష్టం చేస్సున్నాను. మరి మీరు ముందుకు వస్తారా, అని సవాలు చేస్తున్నాను. ఏదో ఉత్తరాలు వ్రాసి, మీ బాధ్యత నుండి తప్పించుకోలేరు. వరి రైతుకు మద్దతు ధరగా రూ. 1000 ఇచ్చి న్యాయం చేస్తారో లేదో మీరే ఆలోచించుకోవాలి. ముఖ్యమంత్రి గారు, రఘువీరా రెడ్డి గారు తెల్లకాగితాల మీద వ్రాసుకొచ్చి ఉపన్యాసాలు ఇవ్వడం కాదు. వరి రైతుకు మద్దతు ధరగా రూ. 1000 లు ఇప్పించండి లేకపోతే ఢిల్లీలో ధర్నాకు రండి. అది కూడా చేత కాకపోతే మీ యొక్క పార్టీ తప్పు పడుతుంది అనుకొంటే రాష్ట్ర ప్రభుత్వమే మద్దతు ధరగా క్వింటాలుకు రూ. 1000 లు జమ చేసి రైతులకు చెల్లించాల్సిందిగా కోరుచున్నాను. అనేక రకాల ఆప్షన్స్ ప్రతిపక్షాల తరపున ఇస్తున్నాం. ఒకటి, మీరు ఢిల్లీకి వచ్చి ధర్నా చేయండి. రెండు, మీరు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి రూ. 1000 లు వచ్చేటట్లు చేయండి. మూడు, ఢిల్లీలో ధర్నా చేతకాకపోతే రాష్ట్రప్రభుత్వమే సపోర్ట్ ప్రైస్ ప్రకటించి ఇవ్వవలసినదిగా కోరుచున్నాను. అదే విధంగా ప్రత్తి, చెరకు, వేరుశనగ, పొగాకు మొదలైన రైతులు తమ పంటలకు గిట్టు బాటు ధరలు లేక తీవ్రమైన ఆందోళన చెందుతున్నారు. నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్, కోస్తా జిల్లాల కొబ్బరి రైతులు ఈ రోజు గిట్టు బాటు ధరలు లేక అనేక రకమైన బాధలకు గురవుతున్నారు. ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే మీరు వేసినటువంటి స్వామినాధన్ కమీషన్ సిఫారసులను తు.చ. తప్పకుండా ఖచ్చితంగా అమలు చేయవలసిందిగా బిజేపి తరపున డిమాండ్ చేస్తున్నాను. రైతులకు న్యాయం చేస్తారో లేదో ఆలోచించుకోవాలి. ఈ రోజు కేంద్రములో రాష్ట్రానికి చెందిన 8 మంది మంత్రులు వున్నారు. వారిని కలుపుకొని ఈ రాష్ట్ర రైతులకు న్యాయం చేయవలసిందిగా కోరుచున్నాను.

శ్రీ మందాడి సత్యనారాయణ రెడ్డి (హన్మకొండ): మేడమ్, ఈ తీర్మానానికి ఒక సవరణ చేస్తూ బలపరుస్తున్నాను. ఇప్పుడు వ్యవసాయ శాఖ మంత్రి గారు బాగానే తీర్మానాన్ని ప్రవేశ పెట్టారు. కాని స్వామినాధన్ కమీషన్ సిఫారసులను దృష్టిలో వుంచుకొని ఈ 50 రూపాయలు ఎక్కువ అనేది కాకుండా తలచుట్టు కాకుండా ఈ విధంగా సవరణ చేయవలసినది. వ్యవసాయోత్పత్తులకు అయ్యే పెట్టుబడులు , ఖర్చులు విపరీతంగా పెరిగినందువల్ల వరికి క్వింటాలుకు రూ.1000 లు, ప్రత్తికి క్వింటాలుకు రూ.3000 లు, మొక్కజన్న కి క్వింటాలుకు రూ.800 లు, వేరుశనగకు క్వింటాలుకు రూ.2800 లు, చెరకు కు క్వింటాలుకు రూ.1500 లు ధరలు పెంచాలని మనం డిమాండ్ చేస్తూ ఈ తీర్మానంలో పెడితే చాలు ముక్కుసూటిగా ఉంటుందిని నేను కోరుతున్నాను మేడమ్.

ఉ.11.00

ఇంకో విషయం ఈ తీర్మానాన్ని శాసన సభ ప్రారంభమైన వెంటనే పెట్టి వుంటే బాగుండేది.రఘువీరారెడ్డిగారు పత్రికల వారితో మేము తీర్మానం పెడుతున్నామన్నారు. ఈ తీర్మానాన్ని అప్పుడే పెట్టి ఉన్నట్లైతే జడివానలు, రాళ్లవానలు, నిందలు, నిష్టూరాలు అన్ని తప్పేటివి, మొత్తానికి సంతోషం , కాని ఈ సవరణ జోడించమని కోరుతూ చివరిగా ఒక్కటే కోరుతున్నా, ఈ లొల్లి బందు అవుతుంది ఇవ్వాళితోటి. అదే విధంగా తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు కావడానికి ఒక తీర్మానం ప్రవేశపెడితే లొల్లి ఉండదు, అందరు బలపరుస్తారు, ఇష్టం లేని వాళ్లు బయటకు వెళ్లిపోతారు. మౌనంగా వుంటారు. అప్పుడు దొంగలు ఎవరో, దొరలు ఎవరో, దొంగకు తేలు కుట్టినట్లు అవుతుంది ఏ లొల్లి వుండదు, ఈ లొల్లిపోయి ఢిల్లీ కోర్టులోపడుతుంది, మనకు, ప్రభుత్వానికి కూడా తలకాయనొప్పి తప్పుతుంది. కొట్లాడే వాళ్లు అందరు కూడా అక్కడకు పోయి కొట్లాడవచ్చు. మన రాష్ట్రం ప్రశాంతంగా వుంటుంది. కనుక ఆ తీర్మానం కూడా మీరే ప్రవేశ పెట్టాలని కోరుతున్నాను.

మేడమ్ డిప్యూటి స్పీకర్: మీరు మాట్లాడతారా? ఇందాక పేరు పెట్టి పిల్చినప్పుడు మీరు లేరు, ఇప్పుడే వచ్చారు.

శ్రీ కొమిరెడ్డి రాములు(మెట్పల్లి): మేడమ్ డిప్యూటి స్పీకర్గారు , మీరు ఎప్పుడైతే డిప్యూటి స్పీకర్ అయినారో మాట్లాడేటప్పుడు అందరిని సమపాలనతో చూస్తారని అనుకున్నాము. మీరు వచ్చిన తరువాత నేను నా ప్రొటస్టు మీ ముందు చేస్తున్నాను. నేను చేయి ఎత్తినప్పుడు మీరు మంచిదని చెప్పారు. ఈ విధంగా జరగనీయం చెబుతున్నాను. రైట్ ఆర్ రాంగ్ ఏమన్నా కాని

శ్రీ ఇ.దయాకరరావు: మేడమ్ డిప్యూటీ స్పీకర్, వారు ఏ పార్టీలో ఉన్నారు?

శ్రీ కొమిరెడ్డి రాములు: మేడమ్ డిప్యూటీ స్పీకర్, (దయాకరరావును ఉద్దేశించి) అరె దయాకర్, నీవు ఏ పార్టీలో ఉన్నావో చెప్పు,

శ్రీ ఇ. దయాకరరావు: మేడమ్ డిప్యూటి స్పీకర్, తెలుగుదేశం పార్టీ

శ్రీ కొమిరెడ్డి రాములు: ( దయాకరరావును ఉద్దేశించి) నీ బొంద పార్టీ, నీవు ఏ పని చేస్తున్నావు? ఏమి దయాకర్ ఇదా నీవు మాట్లాడేది, చెప్పు ఒకసారి ఎన్నికల్లో కొట్లాడి చూడు నీకు అర్థం అవుతుంది, ఎప్పుడు ఎన్టిఆర్, చంద్రబాబునాయుడు బొమ్మ పెట్టుకుని ధర్నా చేస్తావు , నాలాగా ఒక్క ఎలక్షన్ కొట్లాడి చూడు, నేను చాలెంజి చేస్తున్నాను. నీవు ఇలా ప్రతిసారి నన్ను డిస్టర్బ్ చేస్తే రోశయ్యను అనుకుంటున్నావా, లేకపోతే ఇంకొళ్లు అనుకుంటున్నావా? నీ అసుంటి వాళ్లను అందర్ని పడగొట్టి వచ్చాను.

(అంతరాయం)

అసెంబ్లీ స్టార్టు అయిన దగ్గర నుంచి మినిమమ్ సపోర్టింగ్ ప్రయిస్ మీద నడుస్తుంది. ఇది కంటిన్యూస్గా రైతులు అందరు వాచ్ చేస్తున్నారు. ప్రభుత్వం రెండు విషయాలను తీసుకొని వచ్చింది ఒకటి అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకొని పోతామని చెప్పారు, మద్దతు ధర కావాలని చెప్పారు. నిన్న చంద్రబాబునాయడుగారు ఆంధోళన చేశారు. ఈ ఆందోళన తరువాత అందరు మాట్లాడిన తరువాత

అనుకోండి, ఫ్లోర్ లీడర్సు విజయరామారావు, చాడా వెంకటరెడ్డి, మిగతా లీడర్సు అందరు కూడా రేపు జరుగబోతున్న బందును ఈ పరిమాణాల దృష్ట్యా విరమించుకోవాలని ఎవరు కూడా అపీలు చేయడం లేదు. ఒకవేళ అపీలు చేస్తే బాగుంటుంది, కాని ఎవరి దగ్గర నుంచి కూడా అపీలు రాలేదు. నేను అపీలు చేస్తున్నాను. ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకుపోతామని చెప్పినారు. వరికి వెయ్యి రూపాయలు మద్దతు ధర రావాలని కోరుతున్నాను. చెరకుకు 1650 రూపాయలు రావాలి. రిలయన్సు కంపెనీ వాళ్లు మంగలి షాపులు పెడుతున్నారు, ఈ విషయమై ఎవరు మాట్లాడలేదు. ఒక సభ్యుడు మాత్రమే మాట్లాడారు. రైతులకు ఏమి దొరకుండా మధ్యదళారీలు తీసుకొని పోతున్నారు. స్వామినాథన్ కమిటీ రిపోర్టు ప్రకారం ముఖ్యంగా తెలంగాణా ప్రాంతానికి బోరు బావుల క్రింద లేకపోతే ఆయిల్ ఇంజన్లు ,కరెంటు మోటార్లు పెడితే ఒక్క 20 శాతం ఎక్కువ రావాలి దాని మీద చర్చ జరగలేదు. రేపు జరిగే బందు విషయంలో మళ్లీ ఒకసారి అవగాహనకు వచ్చి బంద్ విరమించుకోవాలని చెప్పి అందరి ఫ్లోర్ లీడర్సును అభ్యర్థిస్తున్నాను. అసెంబ్లీలో తీర్మానం చేసి కాన్‌సెన్‌సెస్‌కు వచ్చి మళ్లీ ప్రజల మీద బంద్ భారం పెట్టకుండా ఫ్లోర్ లీడర్సు అందర్ని స్పీకర్ చాంబర్సుకు పిలిపించుకొని మాట్లాడండి. నేను ఏమైనా ఎక్సెస్ మాట్లాడితే I withdraw all the words spoken by me against Sri Errabelli Dayakar Rao and Hon'ble Dy. Speaker.

శ్రీమతి డి.కె.అరుణ (గద్వాల్): మేడమ్ డిప్యూటి స్పీకర్, రాష్ట్ర ప్రభుత్వం , కేంద్ర ప్రభుత్వం ఈ రోజు రైతుల జీవన స్థితిగతులు మెరుగుపర్చడానికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. మన రాష్ట్రంలో రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వడం, వడ్డీ రాయితీలు తొలగించడం, 2004 సంవత్సరంలో ఉన్న మద్దతు ధర దాదాపు 145 రూపాయలు పెంచడం వరకు ఇంకా ఇన్ని చేసినప్పటికి కూడా రైతులకు ఎన్నో చేయవలసిన మాటను ముఖ్యమంత్రిగారు తెల్పడం జరిగింది. ఈ రోజు రైతులయొక్క వ్యవసాయ ఉత్పత్తుల అన్నిటికి కూడా మద్దతు ధరను పెంచే విధంగా ఏకగ్రీవంగా ఈయొక్క తీర్మానాన్ని ప్రవేశ పెట్టినందుకు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నాను.
ఉ.11.10

ఈ తీర్మానానికి ఆమోదం తెలుపుతూ, అఖిల పక్షాన్ని ఢిల్లీ తీసుకువెడతామని చెప్పారు. ఇంతకు ముందు కిషన్ రెడ్డి గారు మాట్లాడుతూ అక్కడ గుజరాత్ ముఖ్యమంత్రి గారు ధర్నా నిర్వహించేరని చెప్పారు. అలాగే ఢిల్లీలో అఖిలపక్షం ఒక రోజు నిరాహార దీక్ష చేసి అయినా దీనిని సాధించడానికి కృషి చేయాలని, ఈ తీర్మానానికి ఆమోదం తెలుపుతూ త్వరలో ఢిల్లీకి అఖిల పక్షాన్ని తీసుకువెళ్లాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె. ప్రతాపరెడ్డి(చేర్యాల ) : అధ్యక్షా, గౌరవ వ్యవసాయ శాఖా మంత్రి గారు ప్రవేశ పెట్టిన తీర్మానంలో కొన్ని మార్పులు చేయాల్సిన అవసరం ఉంది. ఈనాడు సమాజంలో 70 శాతం ఉన్న రైతులు అనేక కష్టాలు, ఇబ్బందులు పడుతున్నారు. వారు పెట్టిన పెట్టుబడులు రాక, సమయానికి ప్రకృతి సహకరించక ఇబ్బందుల పాలవుతున్నారు. ఈ రోజు గౌరవ మంత్రి గారు ప్రవేశ పెట్టిన తీర్మానంలో గిట్టుబాటు ధరలు చాలా సమంజసంగా ఉన్నాయి. కాని రైతులకు ఆపద వచ్చిందని, రైతులకు అన్యాయం జరిగిందని ఏదో మొక్కుబడిగా తీర్మానాలు పంపడం ద్వారా రైతులకు న్యాయం చేసినట్లు కాదు. కేంద్ర ప్రభుత్వానికి ఈ తీర్మానాన్ని ఎన్ని రోజులలో అమలు చేయాలనే సమయాన్ని నిర్ణయించవలసిన అవసరం ఉంది. గతంలో గౌరవ సభ్యులు చెప్పినట్లు చాలా తీర్మానాలు కేంద్రానికి పంపడం జరిగింది. కాని అమలు జరగలేదు. ఆ తీర్మానాల లాగానే ఈ తీర్మానం కూడా కేంద్ర ప్రభుత్వంలో పెండింగు ఉంటే బాగుండదు. గౌరవ సభ్యులు చెప్పినట్లు

ధర్నాలు చేస్తారు, కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండు కూడా చేస్తారు. కాని ఇన్ని రోజులలో ఈ ధరలను అమలు చేయాలి అనేది ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలి. గౌరవ వ్యవసాయ శాఖ మంత్రి గారు 2 నెలలు, 3 నెలల లోపున నిర్ణయం తీసుకుని ఆమోదించాలని కండిషన్ పెట్టాలని కోరుతున్నాను. ఒకవేళ 2 నెలలు, 3 నెలల లోపున కేంద్ర ప్రభుత్వం గిట్టుబాటు ధరలను ఒప్పుకోకపోతే రాష్ట్ర ప్రభుత్వమే సబ్సిడీ ఇచ్చి, రైతులను ఆదుకోవాలని ఈ సందర్భంగా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

అదే విధంగా రైతులకు ఎంతో కాలంగా అన్యాయం జరుగుతున్నప్పటికీ, వాళ్లు అడిగినపుడే మేల్కొని ధరల గురించి అడుగుతున్నాం. లేదా ఓట్ల గురించి వారి వద్దకు వెళ్లినపుడే గుర్తుకు వస్తుంది.

సెక్రటేరియట్‌లో రకరకాల శాఖలు ఉన్నాయి. వీటిలో రెగ్యులర్ మానిటరింగ్ ఉండాలి. స్వామినాథన్ గారు చెప్పినట్లు, పెట్టుబడి పైన 50 శాతం లాభం కలిపి గిట్టుబాటు ధర ఉండాలని రిపోర్టు ఇచ్చారు. ఆ విధంగా రాష్ట్ర సచివాలయంలో ఒక సెక్షను ఉండాలని, ధరలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, మానిటరింగ్ చేసుకుంటూ 50 శాతం ధరను పెంచుకుంటూ గిట్టుబాటు ధరను ప్రతి సంవత్సరం అనౌన్సు చేయాలని నేను కోరుతున్నాను.

ఈ రోజు రైతులు విద్యలో గాని, వృత్తిలో గాని నైపుణ్యం లేకుండా ఉన్నారు. ఏ వస్తువునైనా ఉత్పత్తి చేసినపుడు ఆ ఉత్పత్తి చేసిన వారికి దాని ధరను నిర్ణయించే అధికారం ఉంటుంది. కాని రైతులకు మాత్రం ఆ అధికారం ఉండటం లేదు. ఈ రకంగా మొర పెట్టుకున్నపుడో లేక వారి ఓట్లు అవసరమైనపుడో స్పందిస్తున్నారు తప్ప, రైతులకు ఈ విషయం తెలియదు అధ్యక్షా. కాబట్టి, వ్యవసాయ శాఖ మంత్రి ఛైర్మన్‌గా ఉండి, రాష్ట్రంలోని రైతులు సభ్యులుగా ఉండి, ప్రతి సంవత్సరం పంట గురించి గిట్టుబాటు ధరను నిర్ణయించేలా ఒక కమిటీని ఏర్పాటు చేసి, దానిని అమలు పరచాలని వ్యవసాయ శాఖ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : అధ్యక్షా.

( తెలుగుదేశం పక్షం నుంచి తీవ్ర అభ్యంతరాలు)

మేడమ్ డెప్యూటీ స్పీకర్ : మినిస్టరు గారు చెబుతారు. గవర్నమెంటు నుంచి చెప్పాలి కదా. వినండి.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : అధ్యక్షా, ఒక తీర్మానాన్ని ప్రభుత్వం తరపున ప్రవేశ పెట్టిన తర్వాత ..

( ఈ దశలో తెలుగుదేశం పక్షం సభ్యులు వెల్‌లో లోనికి వచ్చి '' వరికి మద్దతు ధర ఇవ్వాలి'' అంటూ నినాదాలు చేయసాగేరు.)

మేడమ్ డెప్యూటీ స్పీకర్ : మినిస్టరు గారు ఏం మాట్లాడతారో వినండి. వారిని మాట్లాడ వద్దంటారా?

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : ప్రభుత్వం మాట్లాడే మాటలు వినే ఓపిక కూడా లేదా? మిగిలిన ప్రతిపక్ష పార్టీల వారిని కూడా అడుగుతున్నాను. ఇది పద్ధతి కాదు. మీరందరూ మాట్లాడేరు. మీరు మాట్లాడేక మా స్పందన ప్రభుత్వం తరపున చెప్పాలి కదా. ప్రభుత్వం సమాధానం చెప్పడానికి కూడా మీరు ఒప్పుకోవడం

లేదంటే మీ పరిస్థితి ఎలా వుందో అర్థం చేసుకోవాలి. ఎందుకు భయ పడతారయ్యా? మీరు రైతుల గురించి ఎన్ని నాటకాలు ఆడినా జనం మిమ్మల్ని నమ్ముతారా? మీరు వ్యవసాయం శుద్ధ దండుగ అన్నారు. వ్యవసాయాన్ని పూర్తిగా నీరు కార్చిన వాళ్లు మీరు. రోజూ ఓ ఖం డువా వేసుకుని వస్తున్నారు. మీలో వ్యవసాయం చేసేవాళ్లున్నారా? ఇప్పుడు అడుగుతున్నాను. మీ లీడర్ని నిలబడమనండి. ఏ ఏ పంటకు ఎన్ని విత్తనాలు వాడతారు? ఏ ఏ పంటకు ఎన్ని ఎరువులు వాడతారు? ఎందుకు బాబూ వ్యవసాయం గురించి మాట్లాడతారు? తగ్గండి. తగ్గండి.

( వెల్‌లోకి వచ్చిన గౌరవ సభ్యులు ఎండు గడ్డి కట్టలను ఎత్తి చూపిస్తూ, నినాదాలు చేయసాగేరు.)

నేను రిక్వెస్టు చేస్తున్నాను మేడం. నేను 10 శాతం సమాధానం కూడా చెప్పలే దు. ముఖ్యమంత్రి గారు లేరు. నేను పది శాతం సమాధానం చెబితేనే వీరికి చెమటలు పడుతున్నాయే, ఇక పూర్తి సమాధానం చెబితే ఎట్లా వుంటుందో? పార్లమెంటరీ సంప్రదాయం ఏమిటి? వాళ్లు కొన్ని అబ్జెక్షన్సు రెయిజ్ చేస్తారు. వాటికి మేము రిప్లయ్ చెప్పాలి కదా మేడమ్? ఇదేం పద్ధతి? ఈ దొంగ మొక్కులు, పిల్లి మొగ్గలు అయిపోయాయి. మీరు రైతుల నుంచి ఐసొలేట్ అయిపోయారు. రైతులు మిమ్మల్ని దగ్గరకు రానిచ్చే పరిస్థితే లే దు. మీరా రైతుల గురించి మాట్లాడేది? ఏట్లో కొట్టుకుపోయే వాడికి గడ్డి పోచ దొరికినట్లు దొరికితే, అదే బ్రహ్మాండం అనుకుంటున్నారు ఈ రోజు. వీళ్ల పరిస్థితి చూడండి. వీళ్లకి ప్రచారం కావాలి. చివరికి అపోజిషన్ లీడరు పత్రికల వారి వద్ద బాధ పడినారట.

( వెల్‌లోకి వచ్చిన గౌరవ సభ్యులు వెల్ ముందు కూర్చున్నారు. తర్వాత వెంటనే లేచి తమ తమ స్థానాలకు వెళ్లి కూర్చున్నారు.)

శ్రీ టి. దేవేందర్ గౌడ్ (మేడ్చల్): మేడమ్ స్పీకర్. ఈ రోజు ప్రభుత్వం ఏ విధంగా ఈ సమస్య పైన స్పందిస్తో చూడండి. మరొక వైపు వరికి మద్దతు ధర కావాలని రాష్ట్ర వ్యాప్తంగా రైతాంగం ఈ సభ వైపు చూస్తూ వున్నారు.
ఉ. 11.20

అధ్యక్షా, నన్ను చెప్పనివ్వండి. ఎందుకంటే, మా ఆందోళన చెప్పాలి. ఈ రోజు రైతాంగం ఆందోళనతో ఉన్నారు. అన్ని రాజకీయ పక్షాలు మద్ధతుధర కావాలని కోరుతున్నారు. ఇంత జరిగిన తరువాత అధికార పార్టీ మేము ఏదో కావాలని అన్నట్లుగా ముందుకు వచ్చినట్లు పత్రికా ప్రకటన ఇచ్చారు. అటువంటప్పుడు ఇంత చర్చ జరిగినా, ఈ సెషన్ మొత్తంలో అంతా చూస్తే దాని మీద చర్చ జరుగుతోంది. వరికి రు.1,000 మద్ధతు ధర కావాలని, పత్తి, ఇతర పంటలు చర్చకు ఉన్నాయి. వాటి మద్ధతు ధర మీద చర్చ జరుగుతోంది. దీనికి ఏదో రకమైన సరైన సమాధానం ఇవ్వాలి. వారు మైక్ తీసుకున్నప్పుడు మమ్ములను తిట్టడానికే తీసుకుంటారు. మీరు ఏమి చేశారు, మేము ఏమి చేశామని చెప్పుకోవడానికి ఈ విధమైన పద్ధతి ఎంతవరకూ సమంజసంగా ఉంటుంది. ప్రభుత్వం ద్వారా స్పష్టమైన సమాధానం రావాలని తమ ద్వారా కోరుతున్నాను. రు.1,000 మద్ధతు ధర ఇవ్వడానికి సరైన విధంగా స్పందించి ఆ విధంగా ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువస్తాము లేకుంటే సరైన ఏర్పాటు చేస్తామని చెబుతారా? ఇదే విధంగా మిగతా వ్యవసాయోత్పత్తులు పత్తి, వేరుశనగ, చెరకు, మొక్కజొన్న వీటి పరిస్థితి ఏమిటి? రైతుప్రభుత్వం మాది, రైతులను మేము ఉద్ధరిస్తామని చెబుతున్నారు. మూడున్నర

సంవత్సరాల వారి పరిపాలనలో 4,000 మంది ఎందుకు చనిపోయారు? రైతుల పరిస్థితి రోజురోజుకూ ఎందుకు దిగజారిపోతోంది. అనేక యజ్ఞాలు చేసామని అంటున్నారు. ఇన్ని వర్షాలు పడినా, వరిసాగు తగ్గుతోంది. రేపు వారూ, మేము తినడానికి తిండి లేని పరిస్థితులు రాష్ట్రంలో, దేశంలో వస్తాయి. కనీస మద్ధతు ధర ఇవ్వకపోతే ఇబ్బందులు వస్తాయని అందరూ ఆందోళన చేస్తున్నాము. అది వదలిపెట్టి ఎదురుదాడి చేసి రెండుమాటలు చెప్పి అసెంబ్లీ మొత్తం మీద అయిందనిచెప్పి దీనిని క్లోజ్ చేసి బయటపడదామని చెబుతున్నారు. నిన్న ముఖ్యమంత్రిగారు సిటీలో ఉన్నారు. ముఖ్యమంత్రిగారు సమాధానం నిన్న ఎలాబరేట్‌గా చెప్పి మాకు మాట్లాడడానికి అవకాశం ఇచ్చిన తరువాత అందరం కలిసి ఢిల్లీకి వెళదామని అంటే బాగుంటుంది. ఎందుకంటే ఉత్తర భారతదేశంలో అందరూ అలా చేశారు. రు.1,000 గోధుమలకు సంబంధించి చేశారు. వీరికి ఎందుకు చేతకావడం లేదు? వారి పార్టీ మంత్రులు, ఎం.పీలు లేరా? ఏదైనా అడగమనండి. స్వామినాథన్ కమిటి రిపోర్ట్ చూడమనండి. గోధుమలకన్నా వరికి ఎక్కువ ఖర్చు అవుతుందా, తక్కువ అవుతుందాఅనేది ఒక్కసారి ఎక్స్‌పర్ట్ కమిటి రిపోర్ట్‌ను చూసి చెప్పమనండి. ఏ బేసిస్ మీద అక్కడ ఎక్కువ ఇస్తారు, ఏ బేసిస్‌లో మనం తక్కువ ఇస్తామనేది అడగడం లేదు. మేమే కాదు. అన్ని పక్షాలు అడుగుతున్నాయి. ఈ రోజు వారి పద్ధతి ఎలా ఉందంటే, గంటకోతీరుగా, ఇక్కడ అసెంబ్లీ నడుస్తూ ఉంటే, బయట ముఖ్యమంత్రిగారు ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి రు.750 కరెక్ట్, అంతకన్నా ఎక్కువ ఇవ్వము. గోధుమలకు ఈ సంవత్సరానికి ఇచ్చామని తప్పుదారి పట్టించే విధంగా వారు పంపించే ప్రతిపాదనలలో వారికి ఎక్కడ కూడా చిత్తశుద్ధి లేదు. ఈనాడు ప్రతిపక్షం మొత్తం, రైతాంగం మొత్తం ఆందోళన చెందుతున్నారు. ఉద్యమం జరుగుతుంటే, అప్పుడు వారు కళ్లు తెరచి మేము రు.1,000 ఇవ్వాలని వారు మాట్లాడుతున్నారు. వారి ఎం.పిలు చెబుతున్నారు. వారి మంత్రులు మాట్లాడుతున్నారు. వారి పార్టీకి చెందిన ఒక యం.పి.అయితే నేను ముందుకు వస్తాను పోదాం పదండి,రైతులారా మనం రోడ్డున పడదాం, ఢిల్లీలో ఎందుకు ఇవ్వరనిచెప్పి ఈనాడు వారి పార్టీ ఎం.పీ చెప్పినా వారు ఎందుకు ముందుకు రారు. ప్రభుత్వపరంగా ఏమి చొరవ తీసుకుంటున్నారో చెప్పమనండి. ఈ విషయాలు చెప్పకుండా, హరికథలకుపోయి ఇక్కడ వారిని మేము, మమ్ములను వారు తిట్టి , అసెంబ్లీ మూసివేసుకొని పిల్లల మాదిరిగా అల్లరిచేసే కార్యక్రమం కింద చేయడానికి కాదు. ఇది బ్రతుకుతెరువు సమస్య, జీవన్మరణ సమస్య. అర్థం చేసుకొని దానికి జవాబు చెప్పమనండి. ఇస్తారా, ఇప్పించగలుగుతారా, వారికి చేతనవ్వుతుందా, లేకుంటే వారికి చేతకాకపోతే మమ్ములను తేల్చుకోమంటారా చెప్పాలని కోరుతున్నాను. ఏదో హరికథ చెప్పి తప్పుదారి పట్టించవద్దని తమ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డిః దేవేందర్‌గౌడ్‌గారు వ్రాసి పంపిస్తే నేను చదువుతాను. వారి నాయకుడు, ఉపనాయకులు పెద్దగా వ్యవసాయం చేసారా? వారు బాగా విషయాలు తెలిసిన వారా?

( అంతరాయం )

ఉపన్యాసాలు ఎందుకు ఇస్తారు? 365 రోజులూ సేధ్యం చేసిన వారా?

( అంతరాయం )

నా సేధ్యం ఎలా ఉంటుందో చూడడానికి రమ్మనమనండి.

( గౌరవ తెలుగుదేశం పార్టీ సభ్యులు కొందరు లేచి మాట్లాడసాగారు )

వారి వైపు నుండి మాట్లాడితే కూర్చుంటారు. మేముమాట్లాడితే వారంతా అల్లరి చేస్తారు. ఇది ఏమిటి?

( అంతరాయం )

వారు అరచి గీపెట్టుకున్నా మేము చేయవలసింది చేస్తాము.

( అంతరాయం )

అరచుకోమనండి.  అరచుకోమనండి.

( ఈ సందర్భంలో గౌ.వ తెలుగుదేశం పార్టీ సభ్యులు కొందరు పోడియం వద్దకు చేరుకుని, వరికి మద్ధతు ధర రు.1,000 కల్పించాలని నినాదాలు చేయసాగరు )

మేడమ్ డెప్యూటీ స్పీకర్ః  టీ బ్రేక్ ఫర్ 15 మినిట్స్

( సభ 'టీ ' విరామం నిమిత్తం ఉ.11.26 ని.లకు వాయిదా వేయబడింది )

( టీ విరామానంతరం సభ తిరిగి ఉదయం 11 గంటల 46 నిమిషాలకు సమావేశమయింది. )
(గౌ. సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు. )

( వరికి మద్దతు ధర ప్రకటించాలని పేర్కొంటూ ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం )

MR.SPEAKER: I have a suggestion for all of you. నా వద్ద ఒక సూచన , సలహా ఉంది. నేను మీకు ఒక సూచన , ఒక సలహా ఇస్తాను. నేను మాట్లాడే ముందు మీరందరూ మీ మీ సీట్లలో కూర్చోండి. మీరు మీ మీ సీట్లలో కూర్చుంటారా లేదా? అది మీ ఇష్టం . మీరే అన్నారు ఇక్కడ 9 రోజులు, 10 రోజులు చర్చ జరిగిందని. ఇప్పుడు ఈ చర్చ అన్నది ఏదో ఒక కంక్లూజన్‌తో ఎండ్ కావాలి. ప్రభుత్వం ఏం చెబుతుందో, మీరు ఏం చెబుతారో అది మీ ముందే ఉంది. నేను ఈ సభలో చెప్పడానికి ఒక సూచన ఉంది. సభ ముందుకు వెళ్లాలంటే మీరు వెళ్లి మీ సీట్లలో కూర్చోండి.

(అంతరాయం )

మీరు ఏమి చెప్పారు? వారేమన్నారు..... ఇప్పుడు మీరు , if you are serious enough మీరు మంత్రి గారు ఏమి చెప్పారు, అవి విన్న తర్వాత మీరు మాట్లాడాలి. అసలు వారు మాట్లాడితే కదా మీరు మాట్లాడాల్సింది. వారు మాట్లాడితే కదా మీరు విత్‌డ్రా అయ్యేది. మీరు ముందు మీ సీట్లలోకి వెళ్లండి. ఫస్ట్ సీట్లలోకి వెళ్లండి. సీట్లలోకి వెళతారా వెళ్లరా?

(అంతరాయం)

ఖాన్ సాబ్ హౌస్ ఆర్డర్‌మే ఆయేతో మైనారటీ వెల్ఫేర్‌పై మంత్రి గారు రిప్లై ఇస్తారు. ఇప్పుడు ఈ ఇష్యూ క్లోజ్ అయిన తర్వాత మైనారటీ వెల్ఫేర్ పై రిప్లై ఉంటుంది. I am requesting the Members to resume your seats. మీరు వెళ్లి మీ సీట్లలో కూర్చోండి. మీరు వెళ్లి కూర్చుంటే నేను దీనికి పరిష్కార మార్గాన్ని చెబుతాను. మీకు పరిష్కారం కావాలంటే మీ సీట్లలోకి వెళ్లండి. ఇక్కడే కూర్చుని ఈ విధంగా చేస్తే వేరే మార్గం ఏమీ ఉండదు. మీరు వెళ్లి మీ సీట్లలో కూర్చుంటే I will try to find a way out. కేవలం అల్లర్లతోనే క్లోజ్ చేయాలంటే అలాగే క్లోజ్ చేస్తాను.

(అంతరాయం )

మీరు మీ సీట్లల్లో కూర్చోండి. మేం పరిష్కారం చేస్తాము. మీకు అవసరం లేదా? Just now I have received a message from Hon'ble Chairman of the Legislative Council. వారు చెప్పిన తర్వాత మీరు మాట్లాడండి. మీరింకా డిమాండ్సు పెడితే నేను అవకాశం ఇస్తాను.

## ప్రకటన

## (ఆంధ్రప్రదేశ్ శాసన సభలో ఆమోదింపబడిన బిల్స్‌ను ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్ రికమండేషన్స్ కొరకు పంపుట గురించి)

MR.SPEAKER: "In accordance with the rule 147 of the Ad-hoc Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, I return herewith a copy in each of the following bills as passed by the Andhra Pradesh Legislative Assembly at its sitting held on 14th November, 2007 and transmitted to the Andhra Pradesh Legislative Council for its recommendations duly signed by me and state that this house has no recommendations to make to the Andhra Pradesh Legislative Assembly in regard to the said Bills passed by the Legislative Council on 19th November, 2007.

1. THE ANDHRA PRADESH METROPOLITAN PLANNING COMMITTEE BILL, 2007 (L.A. BILL NO. 24 OF 2007)

2. THE ANDHRA PRADESH MUNICIPAL LAWS (AMENDMENT) BILL, 2007 (L.A. BILL NO. 25 OF 2007)

(Interruptions)

Mr. Speaker, If anything more you want, I will try to facilitate.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి : చాలా దురదృష్టం సార్. మేం మాట్లాడతాం, మాట్లాడతాం అంటున్నారు. ప్రభుత్వం నుంచి రిప్లై అవసరం లేదనే పద్ధతి ఏదైతే ఉందో , అది వీళ్ల అభిప్రాయంలా ఉంది. వారి అభిప్రాయాలు ఆ విధంగా చాలా క్లియర్‌గా ఉన్నాయి. ఉదయం ఇదే లీడర్ ఆఫ్ ది అపోజిషన్ మీడియాతో మాట్లాడుతూ , పేపర్లు చూపిస్తూ మేం నిన్న ధర్నా చేస్తే , ఫ్రంట్ పేజ్‌లో మా ఫొటోలు రాకుండా ప్రభుత్వం అడ్వర్టైజ్‌మెంట్ ఇచ్చిందని పాపం చాలా చాలా బాధపడ్డారట సార్.

.ఉ 11..50

అంటే వీళ్లు చేసే ప్రతి ఒక్కటీ కూడా పబ్లిసిటీ కోసం మాత్రమే చేస్తున్నారు, ~~ఈ~~రోజు వీళ్లకు రైతులకు మద్దతు ధర ఇచ్చే విషయం గురించి ధ్యాస లేదు. కేవలం ప్రచారం కోసమే ~~ఈ~~ అసెంబ్లీని వేదికగా వాడుకోవడ మన్నది చాలా దుర్మార్గమైనది, దీన్ని పూర్తిగా ఖండిస్తున్నాం . మమ్ములను సమాధానం చెప్పనీయండి .

MR.SPEAKER: I request the Members to go back to their seats. I will give you an opportunity.

(INTERRUPTIONS)

Please go back to your seats. This is my last and final appeal to the Members. Go back to your seats.

(INTERRUPTIONS CONTINUED)

## ప్రభుత్వ తీర్మానము
## (వ్యవసాయ ఉత్పత్తులపై రైతుకు కనీస మద్దతు ధర పెంపుదల గురించి)

Now, the Resolution is before the House.

MR.SPEAKER: The question is:

'' కేంద్ర ప్రభుత్వం వారు రైతుల జీవన స్థితిగతులు మెరుగు పరచడానికి తీసుకున్న అనేక చర్యలకు ప్రభుత్వం అభినందనలు తెలియజేస్తూ, ఈ సంవత్సరం వ్యవసాయ ఉత్పత్తులకు ప్రకటించిన మద్దతు ధర రైతు పండించటానికయ్యే ఖర్చులకు తగిన రీతిలో లేదని, గిట్టుబాటయ్యే విధంగా లేదని తెలియజేస్తోంది ఈ సభ.

ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఏక కంఠంతో కేంద్ర ప్రభుత్వాన్ని రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర పెంచడం ద్వారా రైతులు గౌరవప్రదమైన జీవనం గడపటానికి, స్వామినాధన్ గారి కమీషన్ సిఫార్సుల మేరకు పండించిన పంటకయ్యే ఖర్చులో 50 శాతం ఎక్కువగా ఇవ్వాల్సిందిగా ఈ శాసన సభ ఏకగ్రీవంగా తీర్మానించడమైనది. ''

(PAUSE)

The motion was adopted and the Resolution was Passed.

గిట్టుబాటు ధరపై ప్రభుత్వ సమాధానం క్లోజ్ అయిపోంది. Now, on minorities welfare. Minister will reply on minorities welfare. No more on MSP. Reply from the Government on minorities welfare.

(INTERRUPTIONS)

I made it very clear. Go and sit there. No more on MSP. Now, let us take up the minorities welfare. I will continue only if the House is in order. Please, మీరు ఏమి చెప్పాలనుకుంటున్నారో అది మీ సీట్లకెళ్లి చెప్పండి. If everybody is here, how do I go ahead? You first go back to your seats.

(MEMBERS BELONGING TO TELUGU DESAM PARTY CONTINUED RAISING SLOGANS)

I have to take up the minorities welfare. Please go back to your seats.

(INTERRUPTIONS CONTINUED)

శ్రీ యన్. రఘువీరారెడ్డి : సార్, ఛైర్‌కు అప్పీల్ చేస్తున్నాను . ఇది రైతు ప్రభుత్వం, రైతు సంక్షేమాన్ని కాంక్షించే ప్రభుత్వం, మేము సమాధానం ఇవ్వడానికి తయారుగా వున్నా, వీళ్లు ఈవిధంగా సమాధానం రాకుండా అడ్డుపడడం వాళ్ల చేతకాని తనం . వాళ్ల నిజస్వరూపం బయట పడుతుందని, నేను చెప్పింది కేవలం పది శాతమే, ఇంకా 90 శాతం వుంది, మిగతా విషయాలు చెబితే నిజంగా వారికి దిక్కుండదని భయపడి అడ్డు కుంటున్నారు. ఇది ఏమాత్రం క్షంతవ్యం కాదు. ఈరోజు వాళ్లు రైతుల గురించి మొసలి కన్నీరు కారుస్తు న్నారు. ఎందుకు అడ్డుకుంటున్నారు సమాధానం చెప్పనీయకుండా? వారికి చేతనైతే, ధైర్యం వుంటే, ఎందుకు నేను చెప్పే సమాధానం వినకుండా పోతున్నారు? ఎందుకు అడ్డుకుంటున్నారు? ఇది పిరికి చర్య, ఇది చేతగాని తనం . ఇది తెలుగుదేశం పార్టీ కార్యాలయం కాదు మీ ఇష్టం వచ్చినట్లు మాట్లాడి పోవడానికి. ఇది అసెంబ్లీ . ఈరోజు మా బాధలు కూడా చెప్పుకోవలసిన అవసరం వుంది. ప్రభుత్వం తరపున పూర్తి సమాధానం, సమాచారం చెప్పడానికి మేము సిద్ధంగా వున్నాం, అవకాశం ఇవ్వండి. ఇది రైతు ప్రభుత్వం, దయచేసి అధ్యక్షా, మీరు అవకాశం కల్పించండి. ఈ విధంగా అడ్డుకోవడం, ఈ విధంగా అరాచకమైన విధానా లతో వ్యవహరించడం మంచిది కాదు. వాళ్లు ముందే ఎజెండాతో వచ్చారు, వాళ్లు మాట్లాడారు గానీ మేము మాట్లాడకూడదు.

MR.SPEAKER: I once again request the Members, ఇక్కడ నిలబడితే ఏమి వస్తుంది? అక్కడికి వెళ్లి మాట్లాడండి. గౌరవ సభ్యులందరినీ రిక్వెస్ట్ చేస్తున్నాను, మీ మీ సీట్లకు వెళ్లి కూర్చోండి.

(ఈ దశలో పోడియం దగ్గర వున్న తెలుగుదేశం పార్టీ సభ్యులు – వరికి మద్దతు ధర ఇస్తారా, పోరాటానికి వస్తారా – అంటూ గట్టిగా నినాదాలు చేస్తున్నారు.)

Subbarayudu Garu, please go back to your seat. While I am putting all my efforts to bring the House to order, unfortunately, it is not happening.

(INTERRUPTIONS)

సుబ్బారాయుడుగారూ, ముందు మీ మీ సీట్లకు వెళ్లి కూర్చోండి మాట్లాడుదురు గానీ . మీకున్న అవకాశాన్ని ఉపయోగించుకోండి. I am sorry. If this is the case, I cannot continue with anything else. ఈవిధంగా చర్చలు లేకుండా కేవలం అల్లరి చేస్తే కాదు.

(ఈ దశలో ఎంఐఎం సభ్యులు కూడా వెల్‌లోకి వచ్చారు.)

Then, I have to call it a day.

MR. SPEAKER: Statistics for the 12th Session deemed tohave been placed on the Tableof the House.

## పన్నెండవ సమావేశపు గణాంక వివరముల పట్టిక

**ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**

**STATISTICS FOR THE TWELFTH SESSION**

**FROM 05.11.2007 TO 20.11.2007**

| | | | |
|---|---|---|---|
| 1. | No. of days for which the Assembly sat | ::: | 10 |
| 2. | No. of Hours for which the Assembly worked | ::: | 39 Hrs. 58 Mts. |
| 3. | No. of starred Questions answered orally | ::: | 84 |
| 4. | No. of answers to Un-starred Questions included in the lists and circulated to Members (Printed List) | ::: | 35 |
| 5. | No. of Short Notice Questions answered | ::: | 4 |
| 6. | No. of supplementaries answered | ::: | 59 |
| 7. | No. of answers to Un-starred Questions placed on the Table of the House on 20.11.2007 | ::: | 41 |
| 8. | No. of answers to Starred Questions placed on the Table of the House on 20.11.2007 | ::: | 68 |
| 9. | No. of answers to SNQs placed on the Table of the House on 20.11.2007 | ::: | 14 |
| 10. | No. of Speeches made by the Members | ::: | 149 |
| 11. | No. of Statements made by the Ministers | ::: | 60 |
| 12. | No. of Bills Introduced | ::: | 9 |
| 13. | No. of Bills Passed | ::: | 14 |
| 14. | No. of Committee Reports presented | ::: | 1 |
| 15. | No. of Short Discussions discussed | ::: | 2 |

**PARTY POSITION IN THE ASSEMBLY AS ON 20.11.2007**

| | | | |
|---|---|---|---|
| 1. | Indian National Congress | ::: | 186 |
| 2. | Telugu Desam Party | ::: | 45 |
| 3. | Telangana Rashtra Samithi | ::: | 26 |
| 4. | Communist Party of India (Marxists) | ::: | 9 |
| 5. | Communist Party of India | ::: | 6 |
| 6. | All India Majlis Ittehad-Ul-Muslimeen | ::: | 5 |
| 7. | Bharatiya Janata Party | ::: | 2 |
| 8. | Janata Party | ::: | 2 |
| 9. | Bahujan Samaj Party | ::: | 1 |
| 10. | Samajwadi Party | ::: | 1 |
| 11. | Independents | ::: | 11 |
| 12. | Nominated | ::: | 1 |
| | **Total** | ::: | **295** |

K.TULJANAND SINGH,
SECRETARY TO STATE LEGISLATURE.

Hon'ble Members thank you for all the cooperation you have extended to me. With the consent of the House, I adjourn the House sine die.

**(Then the House adjourned at 11.56 a.m. *sine die.*)**